నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 2 నవంబర్ 2023 : పేజీలు 12

## కరువు మండలాల ప్రకటన కంటితుడువు : నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** వైకాపా ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించడంలో ఆలస్యం చేయడమే కాకుండా అన్యాయం చేసిందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మండిపడ్డారు. కర్ణాటక ప్రభుత్వం సెప్టెంబర్ నెలలోనే కరవు ప్రాంతాలను ప్రకటించిందన్నారు. కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేసి వెళ్లిందన్నారు. జగన్ ప్రభుత్వం అక్టోబర్ 31 ప్రకటించిందన్నారు. కేవలం 7 జిల్లాల్లో 103 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి, అన్యాయం చేసిందన్నారు. పులివెందుల నియోజకవర్గం, కడప జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలపై పున పరిశీలన చేసి ప్రకటన చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. తిరుపాల్ రెడ్డి, రమేష్, సుబ్బరాయుడు, ఉత్తన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అమరజీవి ప్రాణత్యాగ ఫలమే ఆంధ్రరాష్ట్ర అవతరణ

### -కలెక్టర్ వి.విజయ్ రామరాజు

**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప, తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలిపి, ప్రత్యేకంగా తెలుగు రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు అని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు హాజరవ్వగా.. అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్లు ప్రత్యూష, కౌసర్ భానులు హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఈరోజు నిజమైనపండుగ రోజు అన్నారు. త్యాగధనుల చరిత్రను స్మరించుకుంటూ భవిష్యత్తుకు దిశానిర్దేశాలు ఎంచుకోవటానికి నవంబర్ ఒకటవ తేదీ ఒక గొప్ప అవకాశం అన్నారు. అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగ ఫలితమే.. ఈ రోజు మన తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలిపిందని పేర్కొన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన కారణభూతుడయ్యారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్పవ్యక్తి అన్నారు. ప్రస్తుతం ఒక్క ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవమే కాకుండా తెలుగు రాష్ట్రాలు మొత్తం అమరజీవి త్యాగ నిరతికి ఋణపడి వున్నాయన్నారు. అమరజీవి పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో తెలుగు జాతి నిండు మిగతా 2లో



### - జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:**ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఆ మహనీయుని స్ఫూర్తితో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు.

బుధవారం రాయచోటి నందలి జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథులు శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, జిల్లా ఎస్పి బి. కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాషలతో కలిసి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి మిగతా 2లో



## తెల్లపాడు రోడ్డుపై కంకరతో ప్రయాణికుల అవస్థలు

### - పట్టించుకోని అధికారులు



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని తెల్లపాడు రోడ్డులో గత మూడు నెలల క్రితం కంకర వేశారు రోడ్డు పనులు నిలిపి వేశారు. అంతే ఇక ప్రయాణికులు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు స్కూటర్లు సైకిళ్లు ఆటోల లో ప్రయాణించాలంటే ప్రజల అవస్థలు వర్ణనాతీతం. బద్వేల్ నియోజకవర్గం లోని చివరి మండలం కలసపాడు ప్రకాశం జిల్లా సరిహద్దుల లో ఉన్న మండల కేంద్రమైన కలసపాడు గ్రామాలకు రాకపోకలు జరుగుతున్న విషయంపై ఏ ఒక్క అధికారి పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. కాశినాయన మండలంలోని బాలాయపల్లె వరికుంట్ల జ్యోతి పుణ్యక్షేత్రం అలాగే అమ్మగంపల్లి నుండిమల్లేపల్లి వరకు రోడ్ల దుస్థితి మిగతా 2లో

## ఏమి సాధించారని టిడిపి సంబరాలు

### -ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ఏమి సాధించారని టిడిపి నాయకుల రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్నారో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం వైఎంఆర్ కాలనీలోని కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూఅమావాస్య చంద్రుడు చంద్రబాబు మధ్యంతర బెయిలు పై టిడిపి నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారని, కానీ బాబు పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు తయారైందని విమర్శించారు. వారానికి 3 ములాఖాత్ లతో బాబు జైలు లో ఉన్నారని, కానీ ప్రస్తుతం ఆంక్షలతో నిర్బంధంలో ఉన్న వ్యక్తికి బెయిలు ఇచ్చి హాస్పిటల్ వెళ్ళమని చెప్పారని, ఆయన ఇంటికి వెళ్లవద్దని, కుటుంబ సభ్యులతో మాట్లాడరాదని, సభలు, సమావేశాలు ఏర్పాటు మిగతా 2లో





## ఘనంగా టిడిపి కార్యాలయ ప్రారంభోత్సవం

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:**పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా పూజ హెూమాల కార్యక్రమాలతో సాంప్రదాయబద్ధంగా తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి, వారి సతీమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి వచ్చిన వారికి భోజన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలోని తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు లింగారెడ్డి, వరదరాజుల రెడ్డి, భూపేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తొండూరు శివ మోహన్ రెడ్డి, ముసం రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి, తదితర తెదేపా నాయకులు, మాజీ పట్టణ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు తూగుట్ల మధుసూదన్ రెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, జోగి రెడ్డి, భరత్ రెడ్డి నల్ల భాస్కర్ రెడ్డి, మా భాష, ఆక్కులగారి విజయకుమార్ రెడ్డి, బొజ్జ మైసూరా రెడ్డి, లింగాల విశ్వనాథ్ రెడ్డి, అమర్, నాయకులు, ఉన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ అందజేయాలి

**-మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్ గంగాధర్ రెడ్డి**



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ అందజేయాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మరియు ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలోని రాజారెడ్డి కాలనీ లో బుధవారం గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, అవార్డులో రేషన్ పంపిణీ చేస్తున్న వాహనం దగ్గరికి వెళ్లి రేషన్ పంపిణీ విషయాలపై వార్డు ప్రజలు అడిగి తెలుసుకుని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ అందేలా చూడాలని రేషన్ పంపిణీ దారులకు సూచనలు సలహాలు అందించారు. ఇంకాను అర్హత కలిగి ఉండి రేషన్ కార్డు ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందకపోతే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే అందజేసేలా చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్ పురుషోత్తం డేనియల్, కో ఆప్షన్ చంద్రమౌళి, వైకాపా నాయకులు సంపత్, శ్రీరాములు, రెవెన్యూ సిబ్బంది, జెసిఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, డ్వాక్రా ఆర్పి భారతి, మరియు ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూలు అభివృద్ధికి చైర్మన్ నగదు వితరణ



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**నియోజకవర్గ పరిధిలోనిపెద్దముడియం మండలంలోని ఎన్ కొట్టాల పల్లె జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎత్తపు దస్తగిరి రెడ్డి అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి చింతకాయల చౌదయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ చౌదయ్య మాట్లాడుతూ జడ్పీ హైస్కూల్ లోని త్రాగునీటి ట్యాంకును సంబంధించిన సబ్మెర్సిబుల్ మోటార్ రిపేర్ కావడంతో విద్యార్థులకు త్రాగునీటి ఇబ్బంది తలెత్తకుండా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యత్తపు దస్తగిరి రెడ్డి వెంటనే స్పందించి ఎంఈఓ చౌదయ్య ఆధ్వర్యంలో రూ.10,000/- నగదు ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరికి అందజేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగారాదని, స్కూలు అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎల్లప్పుడూ ముందుంటానని చైర్మన్ దస్తగిరి రెడ్డి తెలిపారు. పాఠశాల అభివృద్ధికి నిత్యం అందుబాటు లో ఉంటూ సహకరిస్తున్న కమిటీ చైర్మన్ దస్తగిరి రెడ్డికి ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు




**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు మంగళవారం 31 వ తారీకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం మేరీ మాతి మేరీ దేశ్ అమృత కలశ యాత్ర ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ఇతర సిబ్బంది కళాశాలలో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశ ప్రగతి లక్ష్యాలను అందుకునేందుకు యువత కృషి చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ ఎమ్ ఎస్ బేగ్ మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు వాటిలో భాగంగా నివేదిత ఐక్యత ప్రతిజ్ఞ విద్యార్థులు కళాశాల అధ్యాపకుల చేత చదివి వినిపించారు. ఈ కార్యక్రమాలు కళాశాల జాతీయ సేవ పథక విభాగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నజ్మా, జయమ్మ, రాజేష్, సాయి శ్రీనివాస్, ప్రవీణ్, ఎన్ వి సుబ్బారెడ్డి, కే సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యుజీడీ పనుల పరిశీలన

**-మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి**

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులలో భాగంగా భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్లు పరిశీలించారు. బుధవారం పట్టణ పరిధిలో నిర్వహించినటువంటి గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు ఏ మేరకు అందుతున్నది మరియు ఇంకను అర్హత కలిగి ఉండి పథకాలు పొందేందుకు ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందులను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారం మార్గాలను తెలియజేశారు అదేవిధంగా అక్కడ జరుగుతున్నటువంటి భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించి పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచనలు అందించారు. కార్యక్ర మంలో వైకాపా నాయకులు చంద్రమౌళి కులయప్ప సంపత్ ఓ రసూల్ ఆర్పి భారతి, సచివాలయం సిబ్బంది మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## తెల్లపాడు రోడ్డుపై కంకరతో ప్రయాణికుల అవస్థలు



**(మొదటి పేజీ తరువాయి)**వర్ణనాతీతం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధిపై దృష్టి నిలిపిందని పాలకులు చెబుతున్న ఇక్కడి గ్రామీణ ప్రాంతాల్లో వాస్తవ పరిస్థితులు ఏ ఒక్కరూ అంచనా వేయడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కలసపాడు మీదుగా ప్రయాణిం చేందుకు ప్రయాణికులు గాని వాహనదారులు గాని స్కూటర్లు, ఆటోలలో విద్యార్థులు ఉన్నత చదువుల కోసం పోరుమామిళ్ల కలసపాడు కళాశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు పడుతున్న అవస్థలు ఎవరికి చెప్పడానికి వీలుకాద నట్లుగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రయాణికు ల అవస్థలు ఎవరికి చెప్పినా పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అధికారులు రోడ్డు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు కళాశాల కు పాఠశాలకు వెళ్లే విద్యార్థుల యొక్క సమస్యలు పరిష్కరించేందుకు తెల్లపాడు రోడ్డుపై ఉన్న కంకరను తొలగించడం గాని లేనియడల రోడ్డునిర్మాణం వెంటనే చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు విద్యార్థులు కోరుకుంటున్నారు. త్వరగా రోడ్డు పనులు చేపట్టి ప్రజలకు సౌకర్యం కల్పించాలని మండల వాసులు కోరుకుంటున్నారు.

## అమరజీవి ప్రాణత్యాగ ఫలమే.. ఆంధ్రరాష్ట్ర అవతరణ



**(మొదటి పేజీ తరువాయి)**గౌరవంతో పాటు మన రాష్ట్రంలో ప్రస్ఫుటంగా అభివృద్ధి కనిపించాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల వారి అవసరాలను గుర్తించి.. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలన్నారు. రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందడుగు వేసేందుకు మనమందరం కృషి చేయాలన్నారు. అందుకోసం ప్రతిఒక్కరూ.. మన జాతీయ నాయకుల కృషి ఫలితాలను ఆదర్శంగా తీసుకుని.. ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ చేసిన ఈ రోజును మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఉన్నత విద్యావంతులు అయిన పొట్టి శ్రీరాములు స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా ప్రధాన భూమిక పోషించారన్నారు. ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన ఆయన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, వారి సమాన హక్కుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచుతూ.. వారి అభివృద్ధికి బాటలు వేస్తూ.. నవంబర్ 1వ తేదీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడం హర్షణీయం అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో భాగంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా వారు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు జాతీయ గీతాలాపన, ఏఆర్ డిఎస్పీ బి. రమణయ్య, ఆర్ఐ వీరేష్ ల నేతృత్వంలో పోలీసులచే గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**(మొదటి పేజీ తరువాయి)**చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సాంఘిక సేవ, విద్యాభివృద్ధిలో విశేషంగా కృషి చేసిన సీనియర్ సిటిజన్స్ రిటైర్డ్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ గంగన్న మరియు సామాజిక కార్యకర్త షేక్ సాహెబ్ పీర్ లను ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేడు తెలుగు ప్రజలు తలెత్తుకొని గర్వంగా జీవిస్తున్నారంటే అది అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగఫలితమే అన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం డిమాండ్ తో 58 రోజులపాటు శ్రీ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న అమరులయ్యారు. ఆయన ఆత్మార్పణ తర్వాత 1956 నవంబర్ 1న భాషా ప్రాతిపదికన ఏర్పాటైన మొదటి రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం అవతరించింది. భారతదేశంలో అనేక భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడడానికి శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఉద్యమం మార్గదర్శకమైనదని చెప్పారు. మన సంస్కృతిని మన పూర్వీకులు మనకు ఇచ్చిన గౌరవాన్ని కొనసాగించడానికి, తెలుగు ప్రముఖులను స్మరించుకోవడానికి తెలుగు మాట్లాడే రాష్ట్రాలతో పాటు ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ అమరజీవి త్యాగనిరతికి రుణపడి ఉన్నామన్నారు. ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ త్యాగ ఫలితంతో 1956 నవంబర్ 1న ప్రత్యేకంగా తెలుగు భాషా ప్రయోక్త రాష్ట్రం ఏర్పడింది. మాతృ భాష తల్లి లాంటిది. తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం. మన రాష్ట్రాన్ని, మన సంస్కృతిని, భాషను గౌరవించుకుంటూ మహనీయుల త్యాగాలు ఆదర్శంగా ముందుకు వెళ్దాం. జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలుగువారిని కూడా మదరాశిలుగా పరిగణించేవారు. తెలుగు భాష మాట్లాడే ప్రజలందరూ ఒకే ప్రాంతంలో ఉండాలని, ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహారదీక్ష చేసి అమరులయ్యారు. ఎంతోమంది మహనీయుల ప్రాణ త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఆంధ్ర రాష్ట్ర మన్నారు. జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ప్రజలందరికీ నేడు శుభదినం. సాంకేతిక పరంగా, విజ్ఞాన పరంగా ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు తమ ప్రతిభను చాటుతున్నారు. ఈ సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో రాయచోటి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినిలు "వేయి నామాలవాడా వెంకటేశుడా" అంటూ చేసిన ఆధ్యాత్మిక నృత్యం అందరిని ఆకట్టుకుంది. జాతీయ గీతాలాపనతో వేడుకలను ముగించారు.అంతకు ముందుగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ వేడుకలలో అడిషనల్ ఎస్పీ రాజకమల్, డిఆర్ఓ నత్యానారాయణ, ఆర్డీవో రంగస్వామి, డిఈఓ శ్రీరామ్ పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఏమి సాధించారని టిడిపి సంబరాలు

**(మొదటి పేజీ తరువాయి)** చేయరాదని ఆంక్షలు విధించి బెయిలు మంజూరు చేశారని వివరించారు. బాబు స్వేచ్ఛకు బెయిలు మంజూరు చేయలేదని, తప్పు చేశాను బెయిలు రాదని బాబుకు తెలుసని, అందుకే అనారోగ్య కారణాల రీత్యా చంద్రబాబు నాయుడుకు బెయిలు మంజూరు చేశారని స్పష్టం చేశారు. నేరం, స్కాం చేయలేదు అని బాబు ఇప్పటికీ చెప్పలేదని, కేసు కొట్టేయలేదని, ఏమి సాధించారు ధర్మం గెలిచింది అని సంబరాలు చేసుకున్నారో అర్థం కావడం లేదన్నారు. నిర్దోషిగా బయటకు వస్తే సంబరాలు చేసుకోవాలని, ఇప్పటికీ నేరారోపణ బాబు ఎదుర్కొంటున్నారని, భవిష్యత్తులోబాబు శాశ్వతంగా చీకటిలో మగ్గిపోనున్నారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వ పథకాలకు ఎన్ఆర్ఐ ప్రశంశలు



**పులివెందుల మేజర్ న్యూస్:** జగన్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలపై ఎన్ఆర్ఐ మహబూబ్ జిలాని ప్రశంసలు కురిపిస్తూ గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగస్వాములు కావడం జరిగింది. మహబూబ్ జిలానీ ఎన్ఆర్ఐ దుబాయ్ లో సాఫ్ట్ వేర్ కంపెనీ నడుపుతూ సొంత పనుల మీద ఇండియా కు వచ్చి స్థానికంగా జరుగుతున్న గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన దక్షతకు ముగ్ధుడై లబ్ధిదారులకు వచ్చిన సంక్షేమ పథకాలను తానే చదివి వినిపించడం జరిగింది అలాగే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో జరిగిన నాడు నేడు , ఇంగ్లీష్ మీడియం కార్యక్రమం ద్వారా రాష్ట్రం లో విద్యా విధానం లో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయని అన్ని వర్గాల అభ్యున్నతి ఆకాంక్షిస్తూనే పేదప్రజల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాబోవు కాలంలో కూడా జగనన్న ప్రభుత్వానికి అండగా నిలిచి మరొకసారి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చేందుకు ప్రజలు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. పులివెందుల జరుగుతున్న అభివృద్ధి దేశం లో ఎక్కడ చూడలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై గంగాధర్ రెడ్డి వైకాపా కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, వైకాపా నాయకులు సిద్దయ్య వీరారెడ్డి, పద్మనాథరెడ్డి, శ్రీరాములు మరియు ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న ఉపాధ్యాయుడు రాధానరసింహ రాజు



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు రాధా నరసింహరాజు దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 81 మంది విద్యార్థినులపరీక్షా ఫీజు మొత్తం 10125 పదివేల నూట ఇరవైఐదు రూపాయలను ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌జి భవానిదేవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతాచక్కగా చదివి నూరు శాతం మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తదనంతరం ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌జి భవాని దేవి మాట్లాడుతూ రాజు దాతృత్వానికి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలోని తోటి ఉపాధ్యాయులు ఆయన దాతృత్వాన్ని అభినందించారు.

## తెలుగు జాతి రత్నం పొట్టి శ్రీరాములు



**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్:** తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ప్రపంచంలో తెలుగు జాతి యావత్తు కు మణిరత్నంగా నిలిచాడని ఐటిఐ ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగరాజు కొనియాడారు. బుధవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఐటిఐ లో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన నాగరాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శప్రాయుడుగా నిలిచాడన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆంధ్ర రాష్ట్ర ప్రతిష్ట ఇనుమడింప చేయడానికి నేటి యువత అన్ని రంగాలలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వలన దుప్పి మృతి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** రాజంపేట పరిధిలో అయ్యప్ప స్వామి గుడి ఆవరణలో ఒక దుప్పిని ఏదో వాహనం ఎక్కించడం వలన ఒక దుప్పి చనిపోవడం జరిగింది ఒక దుప్పికి కాలు ఇరిగి సుమారు అర కిలోమీటర్లు దూరంలో ఉంటే అక్కడే చూస్తున్నటువంటి వ్యక్తులు ఒకరు నాకు చెప్పడం వలన నేను వాళ్లకు ధైర్యం కల్పించి రోడ్డు వైపు ఒక దుప్పిని కాళ్లు విరిగిన దుప్పిని ప్రాణాలు కాపాడడానికి ధైర్యంకల్పించి తీసుకురావడం జరిగింది. తర్వాత వచ్చినటువంటి ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం వలన దుప్పి కారు ఉన్నటువంటి దుప్పి



పారిపోవడానికి కొద్దిదూరం పారిపోవడం జరిగింది అప్పుడు కూడా అక్కడ ఉన్నటువంటి పబ్లిక్కు మా అందరికీ రక్తాలంతాచిమ్మి బట్టలంతా ఉంటే కూడా వాళ్ళు నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరం ఒక వన్యప్రాణిని కాపాడాలన్నటువంటి ఆత్రుత అక్కడ ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి ఉంది వాళ్ళ యొక్క నిర్లక్ష్యం సరైన అటువంటిది కాదు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందాలి

### - కలెక్టర్ వి.విజయ్ రామరాజు



**తొండూరు మేజర్ న్యూస్:** మండల స్థాయి జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో అర్జీదారులకు సంతృప్త స్థాయిలో నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పులివెందుల నియోజకవర్గం తొండూరు మండల పరిషత్ కార్యాలయంలో.. మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు.. జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారం కావాలని తెలియజేస్తూ జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను మండల స్థాయిలో పరిష్కరించే దిశగా మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో అమలు చేస్తోందన్నారు. గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా.. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజల అర్జీలకు అధికారులు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో.. ఆయా శాఖల సమస్యలను నేరుగా సంబందిత అధికారులే పరిష్కరిస్తారని.. స్థానిక ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరులు కురిపించే పంట..ఆయిల్ పామ్

### -ఎన్.ఎం.ఈ.ఓ - ఓపీ పథకం ద్వారా రైతులకు ప్రోత్సాహకం



**కాశినాయన మేజర్ న్యూస్ :** కాశినాయన మండలం గంగన్నపల్లె సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ పామ్ మొక్కను నాటి ఈ కార్యక్రమంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగుబడికి అనువైన ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా సిరులుకురిపించే దిగుబడితో పాటు, రైతులకు లాభదా యకమైన మార్కెటింగ్ సదుపాయం అందనుందని తెలిపారు. గంగన పల్లె దగ్గర వాసుదేవపురం గ్రామానికి చెందిన రైతు గన్నమని దొరబాబు పొలంలో ఉద్యాన శాఖ, వైయస్సార్ జిల్లా సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలో నూతన పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో నూతనంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు ప్రోత్సహిం చడం జరుగుతోందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలోని బి.మఠం, మైదుకూరు, ప్రొద్దుటూరు, శ్రీ అవధూత కాసినాయన, పులివెందుల మండలాల్లో మొత్తం 200 హెక్టార్లలో ఉద్యాన పంటగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించడం జరిగిందన్నారు. ఎన్.ఎం.ఈ.ఓ - ఓపీ పథకం ద్వారా ఈ పంట సాగుకు కేంద్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ పంట సాగు ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయన్నారు. రైతులకు ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అనేక రాయితీలను ప్రకటించిం దన్నారు. ఆయిల్ పామ్ సాగుబడిలో.. అంతర పంటలను కూడా సాగు చేసుకుని రైతులు అదనపు ఆదాయాన్ని కూడా అందుకోవచ్చున్నారు. పోరుమామిళ్ల వ్యవసాయ సహాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి, ఉద్యనాధికారి శ్రీనివాసుల రెడ్డి , సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ జీఎం పి.ఎం. కొండారెడ్డి, మైక్రో ఇరిగేషన్ ఏరియా మేనేజర్ మహేష్ వ్యవసాయ, ఉద్యాన గ్రామ సహాయకులు, ఔత్సాహిక రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

### -ఎంపి, ఎమ్మెల్యేలతోనే రాయచోటి అన్ని రంగాలలో అభివృద్ధి



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం అది ఒక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్న తోనే సాధ్యమవుతుందని అన్నమయ్య జిల్లా మైనారిటీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానం, ఎందరో త్యాగమూర్తుల అలుపెరగని పోరాటాల ఫలితంగా ఆవిర్భవించింది అనిఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఆ మహానుభావుల త్యాగాలను మననం చేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి కోసం మనమంతా అంకితభావం, నిబద్ధతతో ముందుకెళదాం అని మీడియా సమావేశంలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేదల కోసం కృషి చేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చెప్పిన వాటికంటే చెప్పనివి కూడా పూర్తి చేస్తూ నేడు ప్రజల ముందుకు వెళ్లడం ఎంతో సంతోషించాల్సిన విషయం అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిల సహకారంతో రాయచోటి అభివృద్ధికి ఎంతో కృషిచేసిన వారిని ఎన్నటికీ మరువలేమని ఆయన ఆన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మళ్ళీ ముఖ్యమంత్రిగా పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చేసే సంక్షేమం అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీ వాళ్లు ఓర్వలేకున్నారన్నారు. ఏది ఏమైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పాలిట పెన్నిధి అని పేదలే ఆయనకు శ్రీరామరక్ష అని చెప్పడంలో ఎలాంటి సంకోచం లేదన్నారు.

## కొత్తపల్లి దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో భాకరాపురంకొత్తపల్లి ఉంది. రాచపల్లి నుండి తమ అవసరాల నిమిత్తం చిట్వేలికి బైక్ మీద ఇద్దరు వ్యక్తులు వెంకట సుబ్బరాజు కనకరాజు వస్తున్నారు రాజంపేట డిపో బస్సు రాజంపేట నుండి నెల్లూరుకి వెళు తున్న సమయంలో భాకరాపురం కొత్తపల్లి దగ్గర రాచపల్లి నుంచి స్కూటర్లో వచ్చే వ్యక్తులు బస్సును గమనించక పోవడంతో వారికి ఏపీ 39 UM1443 ఆర్టీసీ బస్సు ఢీకొనడంతోతీవ్ర గాయాలయ్యాయి వీరిలో వెంకట సుబ్బరాజు పరిస్థితి పూర్తి విషమంగా ఉందని స్థానికుల సమాచారం వెంటనే 108 అంబులెన్స్ సమాచారం ఇచ్చారు అంబులెన్స్ వచ్చి హాస్పిటల్ కి తరలించిగా తాత్కాలిక చికిత్స చేసి పరిస్థితి విషమించడంతో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ నుండి తిరుపతికి వెళ్లడం జరిగింది హాస్పిటల్లో చికిత్స పొందుతూ వెంకట సుబ్బరాజు మరణించారు ఏఎస్ఐ వెంగయ్యతన సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తులో ఉన్నట్లు తెలియజేశారు.



## యథేచ్ఛగా చెరువులో అక్రమ తవ్వకాలు



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు మండలంలో అన్ని గ్రామాలలో భూ భకాసురుడులు, ఇసుక మాఫియా లే కాక మట్టిని మింగే పూడు పాములు కూడా ఉన్నాయి యదేచ్ఛగా చెరువులలో కుంటలలో మట్టిని త్రవ్వి ఇటుకల నిమిత్తం ఇంటి గుణాతాలు పూడ్చుటకు రియల్ ఎస్టేట్ వ్యాపారుస్తులకు నేలను చదును చేయుటకు మట్టిని యదేచ్ఛగా వాడుకుంటూ కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించుకుంటున్నారు. ఈ సంవత్సరం పీలేరు మండలంలో వర్షాలు లేకపోవడంతో చెరువులు కుంటలు ఎండిపోయాయి దీనిని ఆసరాగా చేసుకుని ట్రాక్టర్ జెసిబి యజమానులు చెరువులోని మట్టిని అక్రమ తవ్వకాలు త్రవ్వి మట్టి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక 5000 నుంచి 10000 వరకు నాణ్యతను బట్టి ఇసుక మాఫియా దారులు అన్ని సొమ్ము చేసుకుంటున్నారు. అదే తరహాలో మట్టిని కూడా లోడు 700 నుంచి 1500 వరకు మట్టిని అమ్ముకుంటున్నారు ఈ విషయాలన్నీ రెవెన్యూ వారికి తెలిసినప్పటికీ నీ పట్టించుకోవడం ప్రతి సచివాలయానికి 11 శాఖలకు చెందిన సిబ్బంది ఉన్నప్పటికీ వారు కూడా పట్టించుకోకపోవడం శోచనీయం.

## 17,18,19 తేదీల్లో నంద్యాలలో మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలు

**రామాపురం, మేజర్‌న్యూస్:** మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బుధవారం రామాపురంలో కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలు సందర్భంగా నవంబరు 17 న నంద్యాలలో జరిగే మహిళల మహా ప్రదర్శన, బహిరంగ సభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని మహాసభలు విజయవంతం చేయాలని కోరారు.మహిళలపై జరుగుతున్న దాడులు నివారించడంలో ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ మహిళా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా స్వేచ్ఛ, సమానత్వం సాధన దిశగా,మహిళా హక్కుల పరిరక్షణ, మహిళా చట్టాల సక్రమ అమలుకు,చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తక్షణ అమలు కోరుతూ రాష్ట్ర మహిళా మహాసభల్లో పోరాట కార్యాచరణ రూపొందిండం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య మండల నాయకురాలు పార్వతి హరిత లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదలపై ప్రత్యేక పూజలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు మాన్య నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి కడిగిన ముత్యంలా బయటకు వచ్చిన సందర్భంగా బుధవారం నాడు రాజంపేట మండలం మునక్కాయలపల్లి గ్రామంలో ఉన్న కనకదుర్గమ్మ తల్లి దేవాలయం నందు గ్రామస్తులతో కలిసి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 108 టెంకాయ కొట్టారు.లిఅనంతరం వేద పండితులు, గ్రామస్తులు కలసి బత్యాల కి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు 33 కోట్ల రుణాలు

**ములకలచెరువు/తంబళ్లపల్లి, మేజర్ న్యూస్:**ములకలచెరువు,తంబళ్లపల్లి మండలంలోని 473 ఐకెపి మహిళా సంఘాలకు 33 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ తెలిపారు. బుధవారం ఆయన ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ సూచనల మేరకు మహిళా సంఘాల గ్రౌండింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలు సకాలంలో చెల్లించాలని సూచించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఏర్పడిన సంఘాలకు సైతం రుణాలు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు.అదే విధంగా చౌడసముద్రం గ్రామీణ బ్యాంకులో 15 సంఘాలకు కోటిన్నర, ముదివేడు గ్రామీణ బ్యాంకులో 8 సంఘాలకు కోటి 20 లక్షలు, గుర్రంకొండ గ్రామీణ బ్యాంకులో కోటి రూపాయలు వరకు రుణాలు అందించినట్లు సీసీలు ఆదిలక్ష్మి, భవాని శంకర్, బద్రి, అంషీరా బేగం తెలిపారు.

## కల్పనాయిని చెరువులో పశువిజ్ఞాన బడి



**రామాపురం, మేజర్‌న్యూస్:**మండలంలోని కల్పనాయని చెరువు గ్రామం మూగిరెడ్డి గారి పల్లె లో బుధవారం పశు విజ్ఞాన బడి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ డా మాల కొండయ్య హాజరు అయ్యారు. ఈ సందర్భంగా డా. డిప్యూటీ డైరెక్టర్ డి.మాలకొండయ్య మాట్లాడుతూ పశువులు పట్ల జాగ్రత లు మెలుకవలు గురించి రైతు సోదరులకు తెలియచేసారు. ప్రస్తుతం పశు సంవర్ధక శాఖలో అమలులో ఉన్నటు వంటి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ గురించి వివరంగా రైతులకు తెలిపారు. అలాగే రైతు భరోసా కేంద్రం ద్వారా ఇన్పుట్ సరఫరాల ద్వారా అందుబాటులో ఉన్నటువంటి %వీ=% దాణా, మెనరల్ మిక్చర్ , పశు దాణా మొదలగు శాఖా పరంగా అందు బాటులో ఉన్న స్కీమ్స్ గురించి వివరించారు .ఈ కార్యక్రమంలో నీలకంటారావు పేట పశు వైద్య అధికారి డాక్టర్ సరోజ కీర్తన మాట్లాడుతూ గ్రామాల్లో పశు పెంపకదరులకి రైతు భరోసా కేంద్రం లో గ్రామ పశు వైద్య సహాయకులు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటారని వారి సేవలను రైతులు సమగ్రంగా వాడుకోవాలని కోరారు గువ్వల చెరువు వేటరినరీ పశు వైద్య శాలనీ సందర్శించారు. ఈ కార్యక్రమంలో గువ్వల చెరువు పశు వైద్య అధికారి డా. ఏం. విష్ణు వర్ధన్ రెడ్డి , విర్బాక్ కంపెనీ వారు మరియు పశు సంవర్తక సహాయకులు గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### -కలెక్టర్ గిరీష పిఎస్




**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లాలో బాల్య వివాహాలు పూర్తిగా నివారించి జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని నారాయణ కళ్యాణ మండపంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్లు, డ్వాక్రామహిళలకు ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ....మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాల్య వివాహాలు జరగడం చాలా బాధాకరమన్నారు. బాల్య వివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితం నాశనం అవుతుందని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఎన్జీవోలు బాల్య వివాహాలు అధికంగా జరిగే ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించి వివాహం చేసుకోబోయే అమ్మాయిలకు అబ్బాయిలకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు.శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్ మరియు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. తెలిసి తెలియని చిన్న వయసులో బాలికలు వివాహం చేసుకోవడం జీవితంలో ఎదుగుదలకు ఎన్నో రకాలుగా అవరోధం కలిగిస్తుందన్నారు.18 సంవత్సరాల లోపు బాలికలకు 21 సంవత్సరాలలోపు అబ్బాయికి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి, వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయలన్నారు. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్సో చట్టం కింద 10 సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని వారికి తెలియజేయాలన్నారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలుచదువుకునే వయస్సులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు.బాల్య వివాహాలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని బాల్య వివాహాలు అరికట్టుటకు ఏర్పాటు చేసిన చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఇందుకోసం గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూబాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సహకరించాలన్నారు.ఎపి పోలీస్ హెల్ప్ లైన్100 ఉమెన్ హెల్ప్ లైన్ : 181 సాధారణ హెల్ప్ లైన్ : 112 కు ఫోన్ చేయాలన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు బేటి బచావో బేటి పడావో పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వర్లు,రాయచోటి, మదనపల్లె, రాజంపేట, ఆర్డీవోలు రంగస్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, సిడిపివోలు, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి వర్కర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.




## ప్రణాళిక ప్రకారమే బెనర్జీపై హత్యాయత్నం

### -వైసీపీ సీనియర్ నాయకులు నాలుగవ వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** గత నెల 28వ తేదీ వైసీపీ కార్యకర్త, దళిత కుటుంబానికి చెందిన బెనర్జీ పై జరిగిన హత్యా ప్రయత్నం యాదృచ్ఛికం కాదని, ప్రణాళిక ప్రకారమే జరిగిందని 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ బెనర్జీ పై హత్యాయత్నం యాదృచ్ఛికం కాదని, ప్రణాళిక ప్రకారమే దాడి చేశారని, బెనర్జీ నందం సుబ్బయ్య హత్య కేసులో ముద్దాయి అని, చనిపోయిన నందం సుబ్బయ్య భార్య అపరాజిత వొత్తిడి మేరకే స్థానిక టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్, హత్యా యత్నం చేయించారని వివరించారు. ప్రవీణ్ గతంలో అనేకసార్లు ప్రెస్ మీట్ పెట్టీ మూడు హత్యలు జరుగుతాయి అని ఎందుకు చెప్పారని, ఇప్పుడు అవినందం సుబ్బయ్య హత్య కేసులో నిందితులవే అని అనుమానంగా వుందన్నారు. ప్రవీణ్ ఆఫీస్ దగ్గర నుండి భరత్, రాము టిడిపి నాయకులు, వైసీపీ కార్యకర్త బెనర్జీ ని వెంబడించి, గాంధీ రోడ్డు లోకాలువ వద్దకు రాగానే అడ్డగించి హత్యా ప్రయత్నం చేశారని, తరువాత వాగ్వాదం, దాడి జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌నందు బెనర్జీ చికిత్స పొందుతున్నారని తెలిపారు. టీవీ రోడ్‌లో ఉన్న ప్రవీణ్‌రెడ్డి టిడిపి కార్యాలయ సీసీ కెమెరా వీడియోలు పోలీసులు పరిశీలించాలని, ఈ దాడిని ఖండించకపోగా టిడిపి పట్టణ ప్రముఖ నాయకులు ప్రవీణ్ ని వెనక వేసుకుని రావడం సిగ్గు చేటన్నారు. బస్సు యాత్ర నిలుపుదల చేయటానికే హత్యా ప్రయత్నం చేశారని, ఈ యాత్రను ఆపితే టిడిపి టికెట్ తనకే వస్తుంది అని ప్రవీణ్ ఆలోచన లో ఉందని అన్నారు. బస్సు యాత్ర ను శవ యాత్ర గా మార్చి చేయాలని అని ఆలోచించారని, హత్యా ప్రయత్నం లో సంబంధం లేకుంటే ప్రవీణ్ ఎందుకు ఇంటి నుంచి పరారు అయ్యారని ప్రశ్నించారు. టిడిపి నాయకులు ఎమ్మెల్యే టికెట్ కోసం కుర్చీల ఆట ఆడుతున్నారని, వరద రాజుల రెడ్డి,సీఎం. సురేష్ నాయుడు, తదితర నాయకులు ప్రవీణ్ రెడ్డి ని వెనుక వేసుకొని మాట్లాడుతున్నారని వివరించారు. ఈ ఘటనపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి, పగిడాల దస్తగిరి, దళిత నాయకులు రాయపు రెడ్డి, సుధాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## జంపు రోప్ క్రీడలో జాతీయ స్థాయిలో మెరిసిన మహమ్మద్ గౌస్

**మైదుకూరు మేజర్ న్యూస్:** కడప జిల్లామైదుకూరు టౌన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మహమ్మద్ బాష జరిగే అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ క్రీడలొ ఎంపికై పాల్గొనబోతున్న సందర్భం గా ఏర్పాటుచేసిన అభినందన సభ లొ అతడిని అభినందిస్తు మైదుకూరు ముస్లింల తరుపున రూ.50000/- నగదును మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఏపీ మస్తాన్ చేతుల మీదుగా అందిచడం జరిగింది. అతడు అంతర్జాతీయ స్థాయిలో పథకం సాదించాలని పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమములో న్యాయవాది అబ్దుల్లా, ఏ యాకూబ్ హుస్సేన్, హెచ్ఎం రమాదేవి లు మద్దిలేటి, రమణ గార్లు ఎస్ టి యు సుబ్బయ్య ,పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు



**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని అన్ని శాఖల అధికారులు వారికి సంబందించిన విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వేముల ఎంపిడిఓ ఏ.విజయ రాఘవ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ అర్జున్ రావ్,వేముల తహశీల్దార్ వెంకట సుబ్బయ్య అన్నారు.బుదవారం మధ్యాహ్నం 3 గంటలకు వేముల మండలం లోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సభా భవనం నందు వేముల ఎంపిడిఓ ఏ.విజయ రాఘవ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ అర్జున్ రావ్,వేముల తహశీల్దార్ వెంకట సుబ్బయ్య అధ్వర్యంలో సచివాలయం సిబ్బంది,వి ఆర్ఓలు, ఆర్ఐలు అలాగే వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహిం చారు.మండల వ్యాప్తంగా నిర్మాణం లో ఉన్న పక్క గృహాలను వెంటనే పూర్తి చేయాలని ,అలాగే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిం చాలని,అలాగే వివిధ సంక్షేమ పథకాలపై సమీక్షిం చారు.అధికారులు సమయ పాలన పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలి అని అన్నారు లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.ఈకార్యక్రమం లో హౌసింగ్ ఏ ఈ రమసుర రెడ్డి,ఈఓపిఆర్డిపద్మావతిఅశోక్ సిబ్బంది ఉన్నారు



## అమృత కలశ యాత్ర విజయవంతం

### స్వచ్ఛంద సంస్థలకు దేశ రాజధానిలో చక్కటి గౌరవం - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, నెహ్రూ యువ కేంద్రంకి కృతజ్ఞతలు



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** ఆజాదీకా అమృత మహోత్సవాలలో నా మట్టి - నాదేశం, నేల తల్లికి నమస్కారం -వీరులకు వందనం భాగంగా చేపట్టిన అమృత కలశ యాత్ర విజయవంతమైనట్టు కడప నెహ్రూ యువ కేంద్రం అధ్యక్షుడు మణికంఠ, అలాగే పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవా సమితి వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా లో వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మట్టిని కలశాల రూపంలో అధికారులు తమకు అప్పగించారన్నారు వీటిని అక్టోబర్ 6 వ తేదీన వైయస్సార్ జిల్లా నుంచి ఢిల్లీకి బయలుదేరామన్నారు. ఢిల్లీ చేరుకున్న అనంతరం అమృత కలశాలలో దేశ ఐక్యత రాగాన్ని చాటుతూ ర్యాలీ నిర్వహించామన్నారు.పవిత్ర మట్టి కలిశాలను రాజ్ భవన్ లో అప్పగించిన అనంతరం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం జాతిని ఉద్దేశించి సందేశం ఇచ్చారన్నారు. ఈ యాత్రకు సహకరించిన వివిధ శాఖల గ్రామ, పంచాయతీ, సచివాలయం అధికారులు, సచివాలయ, పట్టణ, పంచాయితీ పరిధిలోని క్షేత్రస్థాయి అధికారులు, పాఠశాలల, కళాశాలల ప్రధానోపాధ్యా యులు, ప్రిన్సిపల్ లు, విద్యార్థులు పాత్రికేయుల సహకారం తాము ఎన్నడు మరువలేమన్నారు. స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు కూడా దేశ రాజధాని చూసే చక్కటి అవకాశం కల్పించిన నెహ్రూ యువ కేంద్రం, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.




## యన్ఆర్ఐ టిడిపి జనసేన కువైట్ ఆధ్వర్యంలో నిజం గెలవాలి - ధర్మం నిలబడాలి కార్యక్రమం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** 53రోజుల అక్రమ నిర్బంధంలో ఉన్న టీడీపీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడుకి గౌరవ న్యాయ స్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం తో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం పెల్లు బికింది.ఈ ఆనంద క్షణాలను టీడీపీ కుటుంబ సభ్యులతో,కష్టాల్లో తమ వెంట నడుస్తూ, నైతిక మద్దతు,రాజకీయ మద్దతు ప్రకటించిన జనసేన నాయకులు,కార్యకర్తలతో కలిసి పంచుకోవాలని ఈ కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇరు పార్టీ ల నాయకులు తమ సంతోషాన్ని ,ఆనందాన్ని ,తమ అభిమాన నాయకుడి పై ప్రేమను ఒకరికి ఒకరు స్వీట్ లు పంచుకుంటూ తెలియపరిచారు. యన్ ఆర్ ఐ టిడిపి గల్ఫ్ కౌన్సిల్ భ్యులు వెంకట్ కోడూరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు వెనిగాళ్ళ బాల కృష్ణ గారు,ప్రధాన కార్యదర్శి మల్లి మారోతు కోశాధికారి మోహన్ రాచూరి ,అస్మా ,హవాల్లిగవర్నరేట్‌కోఆర్డినేటర్‌లు ముస్తాక్, రెడ్డయ్య చౌదరీ , జనసేన నాయకులు, పత్తిసుబ్బారాయుడు ,హరి రాయల్, చంద్ర శేకర్, అలీ,గ్రంధి ప్రసాద్ , యన్ఆర్ ఐటిడిపి బీసీ సంఘం అధ్యక్షులు శంకర్ యాదవ్ ,సీనియర్‌నాయకులుగుండయ్య నాయుడు ,మహిళా నాయకురాలు నారాయణమ్మ,అంజలి గుండ్రాతి,తిరుపతి రాజు, రవి మలిసెట్టీ ,శ్రీను, మహేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో 33వ వార్డు బంకపాలెంలో కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఈగ యద్దారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా విచ్చేసి198వ రోజు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా నిర్వహించారు అనంతరం కార్యక్రమంలోఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి అవి లబ్ధిదారులకు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలు, పతి ఇంటికి అందించాలని సంకల్పంతో లబ్ధిదారులను నేరుగా కలుస్తున్నట్టు తెలిపారు ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు వారి అర్హతలను పరిశీలించి వెంటనే అమలు పరచాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు ఏమైనా సమస్యలు ఉంటే సచివాలయంలో తెలపాలని అవసరమైతే నా దృష్టికి తేవాలని ఈ సందర్భంగా స్థానిక ప్రజలకుఆమెచెప్పారుసచివాల స్థాయి అధికారులు, వాలంటీర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## మానవతా దృక్పథంతో జగనన్న వైద్యం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం రాఘవరాజుపురం గ్రామ సచివాలయ పరిధిలోని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు వ్యవసాయ సలహా మండలి చైర్మన్,జె సి యస్ కోఆర్డినేటర్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉండాలన్న ధ్యేయంతో ,నలబై ఐదు రోజుల పాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా రెండు అడుగులు ముందుకు వేసి ఆరోగ్యశ్రీనిపటిష్టం చేసి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఐదు దశల్లో స్క్రీనింగ్ చేస్తామని, మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ రెఫరల్ ఆస్పత్రుల్లో చేర్చి వైద్యం అందిస్తామన్నారు. ఇప్పటికే వాలంటీర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే చేశారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష సాహసోపేత నిర్ణయమని, అయితే నియోజక వర్గ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వైద్య సిబ్బంది సేవలు అందించాలని సూచించారు. తదనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర, ఎంపీడీవో జాషువా, ఏవో కామేశ్వరరావు సెక్రటరీ మహేష్, విఆర్ఓ నిరంజన్, మోహన్ రెడ్డి సచివాలయంకన్వీనర్లు.గృహ సారధులు వాలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, సిహెచ్ ఓలు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలు

### ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** జగన్ ప్రభుత్వం రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలనుఅందిస్తోందనిఎంఎల్ఏశ్రీకాంత్‌రెడ్డి అన్నారు.గురువారం లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నూతలలో నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం భవన ప్రారంభంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి రెడ్డెయ్య, సర్పంచ్ రమణయ్య,ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ విజయ భాస్కర రెడ్డిలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో రైతుల ముంగిటకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా ఉన్న రైతు భరోసా కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని సేవలను పొందాలని కోరారు. ముఖ్యంగా రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలను ,మందులను అందించడం జరుగుతొందన్నారు.అంతేకాక గ్రామాల్లో వ్యవసాయ అధికారులు, సిబ్బంది అందుబాటులో వుండి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలతో పాటు అవసరమైన ఇతర సేవలను అందించడం జరుగుతొందన్నారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ లు వెంకట నారాయణ రెడ్డి, రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, ఎంపీటీసీలు జగన్ మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ లు రాజారెడ్డి, సంజీవ రెడ్డి వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా జై ప్రకాష్ వర్మ



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** రాజంపేట పార్లమెంట్ కిషన్ మోర్చా అధ్యక్షుడిగా జయప్రకాష్ వర్మ నియమించినట్లు ,రాయచోటి జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు జై ప్రకాష్ వర్మ ను నియమించినట్లు, వారు తెలిపారు. ముఖ్యంగా జై ప్రకాష్ వర్మ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కిషన్ మోర్చా అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర , జిల్లా బిజెపి నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పార్టీకిశక్తివంచనలేకుండాకృషిచేసిబిజెపిప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలలో వివరిస్తానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## అంగన్వాడి ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే మేడా

రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : రాజంపేట మండలంలో నూతనంగా ఎంపికైన అంగన్వాడీ ఉద్యోగులకు బుధవారం రాజంపేట శాసనసభ్యులు శ్రీ మేడ వెంకట మల్లికార్జున రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అంగన్వాడి ఉద్యోగులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారుబిలిఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
గురువారం
2 నవంబర్ 2023

# ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :**
బద్వేల్ పట్టణంలోని ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బద్వేల్ లో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కేవీ సుబ్బారావు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు కాన్స్టా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు ఆంధ్రులకు ప్రాత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల



కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడుఅని తెలిపారు1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. తర్వాత మళ్ళీ 1941-1942 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య భక్తక సంఘం అధ్యక్షుడు కమిటీ సభ్యులు వఆర్యవైశ్యులందరూ పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేశారు



**మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప**

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :**
పులి వెందుల వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ గోటురు చిన్నప్ప ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన మహనీయులు శ్రీ పొట్టి శ్రీరాములు సాధించిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, చీని రైతులు, వ్యాపారస్తులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



**పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆర్యవైశ్య నాయకులు**

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఘనంగా పూలమా లలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చలపాటి హరినాథ్, కోశాధికారి కెవివి సత్యనారాయణ గుప్తా, మాజీ అధ్యక్షులు మేడా వెంకటసుబ్బయ్య, కామిశెట్టి పార్థసారథి తదితరులు ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు అమరజీవిగా ఉన్నారని వారు అన్నారు. ప్రతిఏటా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున ఉన్నటువంటి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలవేసి ఘననివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్ మాట్లాడుతూఎంతో మంది పోరాట ఫలితంగా తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. నేడు వారి స్ఫూర్తితో రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంక్షేమం, అభివృద్ధి అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. ఆంధ్ర రాష్ట్ర ప్రజ లుగా మనం బలపడుతూ ఈ దేశాన్ని మరింత బలపరిచేందుకు ఎన్నో అడుగులు ముందుకు వేస్తున్నాం దేశ అభివృద్ధిలో మనవంతు పాత్ర పోషి స్తూ ముందుకు సాగుతున్నాం. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాలలు నివాళులు అర్పించడంజరుగుతుందనిఅన్నారు ఈ కార్యక్రమంలోఆర్యవైశ్యులుపట్టాభి రామయ్య, చంద్రమౌళి ఇతర ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**– ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక జడ్పి హైస్కూల్ ఎదురుగా వున్న పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాల వేసి,పుష్పాంజలి ఘటించి ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఘనంగా నివాళులర్పించారు.బుధవారం మరసం ప్రధాన కార్యదర్శి యుగంధర్ ఆచారితో కలసి అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.అలాగే రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రమే శరణ్యమని గట్టిగా నమ్మి పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మార్పణ ఫలితంగానే భారత దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని గుర్తు చేశారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి త్యాగాన్ని స్మరించుకొంటూ వారి ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.



తెలుగు జాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని వెల్లడించారు.

**– టీబి పేషంట్లకు వాసవి క్లబ్ తరపున పౌష్టికాహారం పంపిణీ**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్.పి.హై స్కూల్ నందు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వి.వెంకటేష్ బాబు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేయడం వల్లనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు.ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు,వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు వాసవి క్లబ్ తరపున టీ.బి.వ్యాధి గ్రస్తులకు ఆరవ నెల పౌష్టికాహారం వాసవి క్లబ్ దాతల సహాయంతో అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపరె ంటెండెంట్ డాక్టర్ పద్మాంజలి దేవి మరియు వైద్యులు, వాసవి క్లబ్ గవర్నర్ వి.వెంకటేష్ బాబు,పాస్ట్ ప్రెసిడెంట్ ఫణి కుమార్,వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బి.నరేంద్రకుమార్,కార్యదర్శిఅశోక్ కుమార్, కోశాధికారిఆర్.లక్ష్మిపతి,వైస్‌ప్రెసిడెంట్స్ అనిల్ కుమార్, శ్రీనాథ్, మునికిషోర్, శ్రీకాంత్, శబరి, విజయ్‌కుమార్,మునిరాజు,సంతోష్,వినయ్ కు మార్, వాసవివనితక్లబ్‌కార్యదర్శిజ్యోతిలు పాల్గొన్నారు.

**రాయచోటి, మేజర్ న్యూస్:** 1930లో గాంధీతో కలిసి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకెళ్లిన పొట్టి శ్రీరాములు1942 లో క్విట్‌ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నారు.గాలివీడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాజహాన్ ఆధ్వర్యంలో బుధవారం డిసిసి కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అకుంఠిత దీక్షతో చేసిన ఆమరణ నిరాహారదీక్ష ఫలితంగానే మనకి అక్టోబర్ 1,1953 న ఆంధ్రరాష్ట్రం అవతరించిందని,పొట్టిశ్రీరాములులాంటి11మందిపోరాటయోధులుంటే మన భారతదేశానికి ఒక్క సంవత్సరంలో స్వాతంత్ర్యం సాధించిపెడతాను అని మహాత్మా గాంధీ అన్నారంటే ఆయన అకుంఠిత దీక్ష, పోరాటతత్వం తెలుస్తుందన్నారు.శ్రీ పొట్టి శ్రీరాములు సాధించిపెట్టిన ఆంధ్రరాష్ట్రం, తెలంగాణాలో తెలుగు మాట్లాడే ప్రాంతాలు కలిపి తెలుగు భాషా సంయుక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నవంబర్ 1,1956 న అవతరించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిలాన్, మహబూబ్ భాష, వెంకటరమణ,బయారెడ్డి, రెడ్డి పులి శ్రీనివాసులు శామ్రాజ్, వీరశేఖర్ రెడ్డి, రఫీ, బికారీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# హైవే పనులతో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడండి

**– అధికారులను సంప్రదించిన మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇళ్ల స్థలాల నుండి సుమారు 10 అడుగుల లోతు తవ్వేస్తూ స్థానికులకు రవాణా సౌకర్యం నీరు వంటి వాటికి ఇబ్బందులు పడుతున్నారు.స్థానికుల ఇబ్బందులు తెలుసుకొని మదనపల్లి మాజీ శాసన సభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ బుధవారం అక్కడికి చేరుకుని హైవే అధికారులతో మాట్లాడి వారికి సౌకర్యంగా వుండే విధంగా సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయటమో లేదా లోతు తగ్గించుకున్న హైవే వెళ్ళే విధంగా ప్రణాళిక రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు తెలియజేశారు.దీనిపై అధికారులు స్పందిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయచర్యలుచేపడతామనిహామీఇచ్చారు.తమ సమస్యలను పరిష్కరించడానికివిచ్చేసినదొమ్మలపాటిరమేష్‌కిస్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్విరాజ్, ఒకటవవార్డు ఇంచార్జ్ కంచర్ల మల్లికార్జున నాయుడు, వెంక టమణ యాదవ్, పసుపులేటి శ్రీనివాసులు,కాశీ శ్రీరామ్ వాల్మీకి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వ్యక్తిగత ఆరోగ్య సమాచారము కరదీపిక పుస్తకం పంపిణీ



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని సోముల వారి పల్లె రెండవ సచివాలయం లో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం లో వ్యక్తిగత ఆరోగ్య సమాచారము అనే కరదీపిక పుస్తకం ను పంపిణీ చేస్తూ ఈ కరదీపిక లో సామాన్య ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరమైన సమాచారము ఉందని ప్రతి ఒక్కరూ ఇందు లోని సమాచారము ను అవగాహన చేసుకోవాలని మందులతో పాటు ఆహారపు అలవాట్లు వ్యాయామం ద్వార వ్యాధుల నుండి సురక్షితంగా ఉండవచ్చని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.మహాలక్ష్మి పేర్కొన్నారు.ఈ కార్య క్రమం లో సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్ యంఎల్ హెచ్ పీ గంగ తులసీ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్త గాయత్రి ఆశా కార్యకర్తలు కరుణామణి చంచమ్మ సాలమ్మ శ్రీదేవి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైల్వే స్టేషన్ సమీపంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారనిఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 30వ తేదీన ప్రొద్దుటూరులో జరిగిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో తమ పాఠశాలకు చెందిన ఎస్ ఎం డి బాబా అండర్ 17 విభాగం లోను, సాజిద్ అండర్ 14 విభాగం లోనూ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. బుధవారం ఆ విద్యార్థులను పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయ బృందం అభినందించింది రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికవడంలో కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయులు సంపత్ కుమార్, పద్మావతి, ప్రసాద్, ఆనందమ్మ లకు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించేందుకే గడపగడప

## నూతన పెన్షన్ల పంపిణీ చేసిన వైఎస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హత కలిగిన లబ్ధిదారులకు నేరుగా అందించేందుకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, వాటిలో భాగంగా నూతన పెన్షన్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక పార్నపల్లి రోడ్ లోని రాజారెడ్డి కాలనీ ఆర్చి దగ్గర నుంచి ప్రారంభమై రాజీవ్ నగర్ కాలనీ సచివాలయ పరిధిలోని ,రాజీవ్ నగర్ కాలనీ, రాజారెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డిల, కౌన్సిలర్ రాజేశ్వరి మరియు వైకాపా నాయకుల ఆధ్వర్యం లో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాలు కొనసాగాయి, ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ప్రతి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకుంటూ, వార్డు ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే క్రమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సంబంధిత అధికారులతో సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామంటూ గడపగడప కార్యక్రమాలను కొనసాగిస్తూ, మన వైసిపి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా చాలా వరకు సమస్యలు పరిష్కార మార్గం జరుగుతోందని, గత ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు ఏవి చేపట్టలేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నేరుగా చేరాలన్న లక్ష్యంతోనే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కోడి రమణ పార్నపల్లి కిషోర్ పురుషోత్తం డేనియల్ కోఆప్షన్ చంద్రమౌళి,ఓ తురు రసూల్, వీరారెడ్డి, సచివాలయ కన్వీనర్ లు, జేసీఏ ఇంచార్జ చంద్రమౌళి, కొండలరావు, సచివాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మామిడి మొక్కలు నాటుకున్న రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించాలి



**కె.వి పల్లి మేజర్ న్యూస్ :** మండలంలో బుధవారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పనులను రాష్ట్ర ఉపాధి హామీ అధికారి మహేశ్వర్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి రికార్డులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కూలీలకు అందుబాటులో ఉండి నాణ్యమైన పనులు గుర్తించాలని సిబ్బందికి ఆదేశించారు అనంతరం గోరంట్ల పల్లిలో రైతు నాటిన మామిడి మొక్కలనుపరిశీలించితగినసూచనలుసలహాలుఇచ్చారు ఎంపీడీవో కార్యాలయంఆవరణంలోఇంకుడు గుంతలను పరిశీలించి ఉపయోగ కరమైన పనులు చేయాలని తెలియజేశారు ఉపాధి హామీ అదనపు అధికారి నాగరాజు ఇంజనీరు జివి రమణ సాంకేతిక సహాయకులు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు .

# దోమల నివారణ కొరకు పైరత్రం పిచికారి

## - జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి. వెంకటరెడ్డి



**తొండూరు మేజర్ న్యూస్** : తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుచుపల్లె లో దోమల నివారణ కొరకు పైరత్రం పిచికారీ చేసి, ఇంటింటా ఫీవర్ సర్వే,లార్వా సర్వే నిర్వహించి మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ మలేరియా అధికారి. వెంకటరెడ్డి మాట్లాడుతూ మంచి నీటి నిల్వలలో పెరిగే అనాఫిలిస్ దోమ మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. ఇంటి పరిసరాల్లోని చిన్న చిన్న నీటి నిల్వలలో పెరిగే ఏడిస్ దోమ డెంగీ చికెన్ గున్యా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. మురికి నీటి నిల్వలలో పెరిగే క్యూలెక్స్ దోమ బోదవ్యాధి. మెదడువాపు వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. దోమల వ్యాప్తిని అరికట్టుటకు ఇంటి మురికి కాలువలో చెత్త చెదారం వేయకూడదు. మురికి నీరు ఎప్పుడూ పారినట్లు చూడాలి. కొళాయిల లీకేజి లేకుండ చూడాలి లేకపోయినచో నీరు నిలిచి దోమల ఉత్పత్తి జరుగును. ఎయిర్ కూలర్ లోని నీటిని వారానికి ఒకసారి మార్చాలి. ఇంటి పరిసరాలలో నీరు నిలువకుండా చూడాలి. మురికి నీరు నిల్వలో వారానికొకసారి కిరోసిన్ ఆయిల్ లేక వాడిన ఇంజను ఆయిల్ చల్లంలి, దోమల పుట్టుక వుండదు. ఇంటి పరిసరాలలో పనికిరాని పడవేసిన తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరిచిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగును. అలాంటి వాటిని తొలగించంలి. ఇంటి పై కప్పు వున్న ట్యాంకులకు మూత అమర్చాలి. లేకపోతే దోమలు గ్రుడ్లు పెట్టి పెరుగుతాయి. నీటిని వారానికి పైగా నిలువ నివ్వకూడదు. వారానికి ఒకసారి నీరు మార్చి నింపుకున్నట్లయితే దోమల బెడద వుండదు. పూలకుండీలలో, ఇంటి పైకప్పుపై నీరు నిలువనివ్వకూడదు. సెప్టిక్ ట్యాంకు గ్యాస్ పైపులకు జాలీలు అమర్చంలి . ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించి అన్ని నీటి నిల్వలను, పాత్రలను శుభ్రపరిచి తిరిగి నీరు నింపుకోవలెను. అని వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య సీనియర్ అసిస్టింట్. నరేష్, యం. హెచ్. ఈ.ఓ.ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్త గంగా గౌరీ పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు

## - ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణరెడ్డి

**మైదుకూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవంను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదాన ఫలితంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగినది మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలోతెలుగువారికి అన్యాయానికి వ్యతిరేకంగా భాషా ప్రాతిపతయుక్తంగా ఏర్పడ్డ మొదటి రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం. ఇందులో పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహార దీక్ష ఫలితంగా తొలి రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని కొనిఆడారు. ఆంగ్లఅధ్యాపకులురాధారామ్మాట్లాడుతూగాంధీ ప్రియ శిష్యుల లో ఒకరైన, రెండవ గాంధీగా పేరుపొందిన పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో దళితులకు ఆలయ ప్రవే శంలోనూ మరీ ముఖ్యంగా తెలుగు వారికి ఒక ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఆయన చేసిన నిరాహార దీక్ష ఫలితంగా అప్పటి ప్రధాని జవ హర్ లాల్ నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అంకురణకు బీజం ఏర్పడిందని తదనంతరం ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి, ఉప ప్రధానాచార్యులు సుభాన్‌సాహెబ్ఇతరఅధ్యాపకఅధ్యాపకేతర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు





**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ వేడుకలు మైదుకూరు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో జరిగాయి అమ్మ వారిశాలలో పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి నివాళి అర్పించి తరువాత మార్కెట్ లోని అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూల మాలవేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా అవొపా అధ్యక్షులు దరిశా శ్రీనివాసులురాష్ట్ర అవతరణ కు పొట్టి శ్రీరాములు చేసిని కొనియాడారు ఈ కార్యక్రమం లో యలవలి హరికిషన్ దొంతు వెంకట సుబ్బయ్య ఏలిశెట్టి గురు ప్రసాద్ దరిశా శ్రీనివాసులు పబ్బతి వేణుపల్లెవెంకటేశ్వర్లుఇమ్మిడిశెట్టిసతీష్చిల్లంకూరి మారుతి మలిపేద్దుహరినాథ్ అయ్యప్పుశెట్టి సురేంద్ర పబ్బతి రాజ గోపాల్ పేరూరు రామ గుప్తా సగలా సునీల్ బొగ్గరపు సునీల్ కటకం రామయ్యపాలూరు చంద్ర పాల్గొన్నారు



# ఏ.పీ.ఎస్.ఆర్.టి.సి లక్కీ డిప్ విజేతలు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల నూతనబస్టాండ్‌లోప్రయాణీకుల సమక్షంలో బుధవారం లక్కీ డ్రాలో పులివెందులకు చెందిన. మేరీ.లక్ష్మి ప్రభ.పద్మావతి.లు డ్రాలో గెలుపొందినట్లు ఇంచార్జ్ డిపో మేనేజర్ శ్రీ గోవర్ధన రెడ్డి తెలిపారు. డీ.ఎం మాట్లాడుతూ ప్రయాన రంగములొప్రయనీకులను ప్రోత్సాహిం చేందుకుగిఫ్ట్ పద్ధతిని పెట్ట మన్నారు. అంతే కాకుండాలాజిస్టిక్ పక్షోత్సావాలు సందర్భంగా ప్రతి.ఉద్యోగి మూడు లేకనాలుగుడోర్‌డెలివరీపార్సిల్సునుచేయాల న్నారు. పులివెందులకు చెందిన మధు మేహ వ్యాధి నిపుణులుడాక్టర్ చంద్రలేఖ మరియు శ్రీ లక్ష్మి వెంకటేశ్వరమెడికల్స్ వారు గిఫ్ట్ లు.అందించి నందుకు ప్రత్యేకకృతజ్ఞతలుఅన్నారుసీనియర్ ట్రా ఫిక్ఇన్స్పెక్టర్.కుళ్ళాయప్ప. హెడ్‌గార్డ్ వేంకటేశ్వర రెడ్డి.టి.ఐ.లుడి.ఆర్.ఎం.రెడ్డి.జి.ఏ.ఎన్. చారి పాల్గొన్నారు

# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

## - ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు అక్టోబర్ 29వ తేదీన కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వారికి బుధవారం జిఎంసి కళ్యాణ మంటపంలో నాగ చంద్రశేఖర్ రెడ్డి పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించగలగాలని, ముఖ్యంగా నేటి పరిస్థితులలో యువతకు మార్షల్ ఆర్ట్స్ ఆవశ్యమని తెలిపారు. మార్షల్‌ఆర్ట్స్‌సాధన వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆత్మస్థైర్యంతో మెల గలుగుతారని అన్నారు. ద్రోణా చార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించిజాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మన ప్రాంతానికి, దేశానికి పేరు ప్రఖ్యా తలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అకాడమీకి, క్రీడాకారులకు తన సహాయ సహకారాలు సదా ఉంటాయని తెలియజేశారు. మాస్టర్ సునీల్ మాట్లాడుతూ కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో ఎస్.కౌశిక్, బి.కౌశిక్, బాలాజీ లు రజత పతకాలు,బి.సాయిపవన్,రేశ్వంత్ కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. వీరు డిసెంబర్ మాసంలో ఒంగోలులో జరగబోవు జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శిచౌడవరం నరసింహ, కోచ్ కె.గంగారాం, విజయ్ భాస్కర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## టీవీకె సంఘం నాయకులకు ఆత్మీయ సత్కారం



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర కమిటీ లో రాష్ట్ర ఉపాధ్య క్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన బొల్లు సోమశేఖర్ ,ఆర్గనై జింగ్ సెక్రటరీగా ప్రమా ణ స్వీకారం చేసిన బొమ్మి శెట్టి చంద్ర శేఖర్ లకు తొగటవీర క్షత్రియ కుల బంధు వులు చౌడం సూరిబాబు, గాలి రవిప్రకాష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. మంగళవారం నగర పరిధిలోని కృష్ణాపురం లో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి మాత ఆలయ సన్నిధిలో వారికి ఆత్మీయ సత్కారం నిర్వ హించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్ హాజరై బొల్లు సోమశేఖర్, బొమ్మి శెట్టి చంద్రశేకర్ లను సత్కరించారు .తొగట వీర క్షత్రియ కుల బంధువులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో ముందు భాగాన ఉంటున్న వారి ఇరువురిని సత్కరించుకోవడం అభినందనీ యమని ,ఇలా ంటి మంచి కార్యక్రమానికి చౌడం సూరిబాబు ముందుకు వచ్చి ఆత్మీయ సత్కారం నిర్వహిం చడం ఎంతైనా సంతోషమ న్నారు. మనవారిని మనం గౌరవించుకునే సాంప్రదాయానికి ప్రతి ఒక్కరూ శ్రీకారం చుట్టాలన్నారు. పదవులు పొందిన వీరు కుల బంధువులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు .అనంతరం సత్కారగ్రహితలుబొల్లు సోమశేఖర్, బొమ్మిశెట్టి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కార్మికులనుఆదుకోవాలనిఅన్నారు. బీసీ కులగ నననుచేసి జనాభా ప్రకారం చట్టసభలలో పెద్దపీట వేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కుల బాంధవులు గాలి రవి ప్రకాష్, ఉమ్మడి సెట్టీ సుబ్రమణ్యం, కొయ్యగూర కొండయ్య, బడిగిన్నలవేణు ,గంజికుంట కృష్ణ, చెన్నా శ్రీనివాసులు, కాటా పృద్వి, గోవింద్ శ్రీకాంత్, గాలి రామాంజ నేయులు, కొరముట్ల శివ, సంగీనాథం రామసుబ్బయ్య, పల్లా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## కుల,మత,రాజకీయాలలకు అతీతంగా సంక్షేమ పథకాల లబ్ధి

– ఎమ్మెల్యే నవాజ్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా కితాబునిచ్చారు.బుధవారం 10వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం వార్డు కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లా డుతూ తన తండ్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.తన తండ్రి అడుగు జాడల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పయనిస్తూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు.అనంతరం వార్డ్ కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను చెప్పిన సమయానికి నెరవే రుస్తూ ప్రజలకు అండగా నిలిచార న్నారు.కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నారన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దకే వైద్యసేవలు చేరవేస్తున్నా మ న్నారు.సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి రూ.5 నుండి 10 లక్షల వరకు లబ్ధి చేకూరుతో ందన్నారు.ఇక ఎమ్మెల్యే నవాజ్ బాషా మదనపల్లి పట్టణాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తున్నారని,ప్రతి వార్డుకు నిధులు కేటాయించి మౌలిక సదుపా యాల కల్పనకు చొరవ చూపు తున్నారని కొని యాడారు.వచ్చే శాసనసభ ఎన్ని కల్లో ముఖ్య మంత్రిని,ఎమ్మెల్యే నవాజ్ బాషాను మరోసారి గెలిపించుకుని తద్వారా అభివృద్ధికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో మునిసిపల్ కమీషనర్ కె.ప్రమీలా, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, పి.రాజేష్, ఎస్.వి. రమణ, వెంకట శివారెడ్డి,ఇర్ఫాన్ ఖాన్,ఈశ్వర్ నాయక్, శ్రీనివా సులు,రామిశెట్టి శివయ్య, సుధాకర్, రహీం,రేణుకమ్మ,కో–ఆప్షన్ మెంబర్ శారదమ్మ,వైఎస్సార్ సీపీ కార్మిక విభాగం షరీఫ్ వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నపల్లిలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం...



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి. కొత్తకోట మండలం మొటుకు గ్రామ పంచాయతీలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని మండలంలోని టీడీపీ నాయకులు నిర్వహించారు. బుధవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలతో బి.కొత్తకోట మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి గారి సూచనలతో రాజంపేట పార్లమెంట్ బీసీ కార్యదర్శి, యూనిట్ ఇంఛార్జి మొటుకు శివ, బి.కొత్తకోట టౌన్ క్లస్టర్ ఇంఛార్జి కనకంటి ప్రసాద్ ఆధ్వర్యంలోబి.కొత్తకోట మండలం మొటుకు గ్రామ పంచాయితీ చిన్నపల్లి లో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ఎండీ మస్తాన్, గ్రామ కమిటీ అధ్యక్షులు బాధ్యలిరెడ్డి, శీనా, గోపాల్, రఘుపతి నాయుడు, అమర , అంజలప్ప, కొమ్మిరి శంకర, దామోదర నాయుడు, మహిళలు, గ్రామస్థులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనా లు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిది ద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


## కులమత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజవర్గంలోని కులమత పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు బుధవారంజమ్మలమడుగు పట్టణంలోని 20వ వార్డు లోని స్థానిక టీటీడీ కల్యాణమండపం వెనుక, టెక్కయాచేను వీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వ హించారుకుల,మత,పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడదామని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి తెలిపారు."20వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ప్రభుత్వ కార్యక్ర మాలు చేసుకో వాలన్నారు.అధికారులు, వాలంటీర్లు, ప్రజాప్రతి నిధులతో కలసి ఇం టింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రభు త్వం నుంచి చేకూరిన లబ్దిని ఆయా కుటుం బాలకు ఎంత చేకూరిందో బుక్ లెట్ ద్వారా వివరించారు.ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఎన్నికల సమయంలో మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలన్నీ మాట తప్పకుండ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హామీలను నెరవేర్చక పోగా మేనిఫెస్టోనిసైతంతొలగించి వేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మళ్లీ చక్కటి సువర్ణ పాలన జరగాలంటే జగనన్నకు మనమందరం అం డగా నిలబడి మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవా లన్నారు.ఈ కార్యక్ర మంలో మునిసిపల్ ఛైర్పర్సన్ వేల్పుల శివమ్మ, వైస్ చైర్మన్ సింగరయ్య,కౌన్సిలర్ షైక్ షామీర్, బుజ్జి, కొట్టాలబాషా,కో అప్షన్ సభ్యు లు ఫయాజ్ బాషా,18 విద్యుత్ అధికారులు, పలు వురు ప్రజా ప్రతినిధులు, అధికారులు,సచివాలయసిబ్బంది,వాలంటీర్లు, వైఎ స్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలపై వివరిస్తున్న ఎమ్మెల్యే

## ప్రతి జాబ్ కార్డు దారునికి ఉపాధి పని కల్పించాలి

– ఉపాధి హామీ ఏపీవో డాక్టర్ వసంత కుమార్

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఉపాధి హామీ ఏపీఓ డాక్టర్ వసంత కుమార్ తెలిపారు. బుధవారము మండల ఎంపీడీవో సభ భవనంలో ఉపాధి హామీ ఫీల్డ్‌అసిస్టెంట్ తో సమావేశంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీవో వసంత కుమార్ మాట్లాడుతూరాబోయే సంవత్సరము మండలములో ప్రతి జాబ్ కార్డు కలిగిన కుటుంబానికి వంద రోజులు పని కల్పించడం కొరకు, పనులు గుర్తించుట కొరకు, అవసరము లేని పనులు పూర్తి చేయుట కొరకు, ప్రభుత్వ సముదాయములయందు వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ మరియు ప్రతి గ్రామ పంచాయతీకి కమ్యూనిటీ ఇంకుడు గుంతలు గుర్తించుట కొరకు సమావేశంలో వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు అర్పించిన వైకాపా నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పూల అంగల్ల వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి వైకాపా నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూఎంతో మంది పోరాట ఫలితంగా తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. నేడు వారి స్ఫూర్తితో రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంక్షేమం, అభివృద్ధి అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. ఆంధ్ర రాష్ట్ర ప్రజలుగా మనం బలపడుతూ ఈ దేశాన్ని మరింత బలపరిచేందుకు ఎన్నో అడుగులు ముందుకు వేస్తున్నాం దేశ అభివృద్ధిలో మనవంతు పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతున్నాం. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాలలు నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, ఖాదర్ పురుషోత్తం డేనియల్ కో ఆప్షన్ చంద్రమౌళి, వైకాపా నాయకులు మస్తాన్ చంద్రమౌళి ఇతర నాయకులు పాల్గొన్నారు

## వైభవంగా మహాగణపతికు ప్రత్యేక పూజలు





**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీలో వెలసి ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన మహాగణపతి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధ వారం సంకష్టహరచతుర్థి సందర్బంగా సాయి బాబా ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు సాయిబాబాకు, అలాగే శ్రీ మహాగణపతికి విశేష అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగాఅధికసంఖ్యలో భక్తులు సాయిబాబా, గణపతిను దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

-ఎంపీడీవో గంగయ్య

**కలికిరి మేజర్ న్యూస్ :** జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 9 గంటలకు కలికిరి మార్కెట్‌యార్డ్ఆవరణంనందుఅన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష ఆధ్వర్యంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించిపరిష్కారముకొరకుచర్యలు తీసుకోబడునని కావున ఈ అవకాశమును ప్రజలు వినియోగిం చుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు.

## నేడు బిజెపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులురాలు రాజంపేట పర్యటన

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** పురందేశ్వరి రాజంపేట పర్యటన వివరాలురాష్ట్ర అధ్యక్షులుగా దగ్గుబాటి పురందేశ్వరిభాధ్యతలు చేపట్టిన తరువాతపార్టీబలోపేతానికిరాష్ట్రంలోని అన్ని జిల్లాల పర్యటన లో భాగంగా నేడు రాజంపేట కు విచ్చేయుచున్నారు. ఉదయం బోయనపల్లి కి వెళ్లి అక్కడున్న చేనేత కార్మికును కలుసుకొని వారి యోగక్షేమములను తెలుకొని వారికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాల గురించి వివరిస్తారు. అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు. 9.45 నుండి 10.15 మధ్యలో అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించెదరు అనంతరం ర్యాలీగా తోట కళ్యాణ్ మండపానికి చేరుకొని10.30నిలకుస్థానికతోటకల్యాణమండపంలోరాజంపేట పార్లమెంట్ కు సంబందించిన బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి రానున్న ఎన్నికల దృష్ట్యాదిశ దశ నిర్దేశిస్తారు. సాయంత్రం 6. గం లకు చిత్తూరు పర్యటనకు బయలుదేరుతారు. అన్నిఅన్నమయ్యజిల్లాఅధ్యక్షులు సాయి లోకేష్ తెలిపారు

# ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమానికి అనూహ్య స్పందన

– ఆ పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని మదనపల్లె నియోజకవర్గం జనసేన నాయకులుశ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో మదనపల్లి జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనితల అధ్యక్షతన ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమం 12వ రోజయిన మంగళవారం రాత్రి కొత్తపల్లె పంచాయతీ పాలెం కొండ,రెడ్డిగానిపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి,ప్రజలకు జనసేన పార్టీని దిక్కని ఈసారి జనసేన–టిడిపి ఉమ్మడి అభ్యర్థులు గెలిపించు కోవడం తమ లక్ష్యమని ప్రజలు స్వచ్ఛందంగా చెప్పడం మార్పుకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు,పవన్ కళ్యాణ్ ఆశయాలు వచ్చి యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం శుభ సూచికమన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత,మదనపల్లి జనసేన సీనియర్ నాయకురాలుచామంతులమల్లిక,మదనపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి లక్కసంద్రం కిరణ్ కుమార్ రెడ్డి,జనసేన నాయకులు గంగాధర,రామిశెట్టి నాగరాజు, వెంకటేష్,తొక్కోల శివప్రసాద్, సిద్దు, స్టీఫెన్, సుధీర్,బహదూర్,శంకర తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఆర్యవైశ్య సభ ఘన నివాళులు




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా బుధవారం పట్టణంలోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహమునకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు కోశాధికారి మిట్టా శంకర్, మీడియా కమిటీ కన్వీనర్ సివి సురేష్ ఆర్యవైశ్య సభ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజలు విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండండి...

మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య

**తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మండలంలోని మారుమూల గ్రామాలలోని ప్రజలు విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, మలేరియా, డయేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఇప్పటికే పలువురు రోగులు విష జ్వరాల బారిన పడినట్లు తెలిపారు . ఎవరికైనా తలనొప్పి, ఒంటి నొప్పులు, జ్వరాలు వచ్చిన వెంటనే ముందస్తుగా ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా ఉపశమనం పొందాలని తీవ్రమైతే యుద్ధ ప్రాతిపదికన స్థానికంగా ఉన్న సిహెచ్సి లేదా పీహెచ్సీ కోసువారిపల్లి ఆసుపత్రులలో చికిత్స పొందాలన్నారు. నిరుపేద రోగులు ఆరోగ్యపరంగా ఎలాంటి వ్యాధులు సోకిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని మీసేవ కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు . ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు తోబాటు అవసరమైన మందులు, మాత్రలు అందుబాటులో ఉండి ఖరీదైన వైద్యం అందిస్తున్నామని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బిజెపిలో చేరిక

బిజెపి మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాచనూరు సుబ్బరాయుడు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీ కి దగ్గరవుతున్నారని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాచనూరు సుబ్బరాయుడు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో మండల కమిటీతోపాటు గ్రామస్థాయిలోని బూత్ కమిటీలను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎస్సీ కాలనీకి చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు 20 కుటుంబాల ప్రజలు భారతీయ జనతా పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసే పార్టీ అని అన్నారు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పుష్కలంగా నిధులు అందిస్తున్న అభివృద్ధి మాత్రం ఎక్కడా కనిపించలేదు అన్నారు. వర్షాలు లేక కరువు తాండవిస్తున్న కడప జిల్లాలో కరువు మండలాలను ప్రకటించకపోవడం బాధాకరమైన విషయం అన్నారు భారతీయ జనతా పార్టీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా ముడవాల గ్రామానికి చెందిన విజయకుమార్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వారి వెంట బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య బుసెట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కడప జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ




**మైదుకూరు మేజర్ న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కడప జిల్లా మైదుకూరు పట్టణంలో రైతు సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్లో జరిగిన నిదర్శన కార్యక్రమాన్ని ఉద్దేశించి రమణ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంతో రైతులు వర్షాకాలం వేసిన పంటలు దెబ్బతిన్నాయని, అలాగే కేసి కెనాల్ హైయట్టుకు నీరు విడుదల చేయకపోవడంతో కెసి కెనాల్ రైతులు ఖరీఫ్ సీజన్లో పంటలు వేయలేకపోయారని అలాగే తెలుగు హాయ్ కట్టు రైతులకు కూడా నీరు విడుదల చేయకపోవడంతో రైతులు ఖరీఫ్ సీజన్లో పంట వేయలేకపోయారని కావున రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని అలాగే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంవత్సరానికి 7500, కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు మాత్రమే ప్రతి సంవత్సరం సాయం చేస్తున్నారని అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు 15000 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం 12000 రూపాయలు సాయం చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. కడప జిల్లాలోని కేసీ కెనాల్, తెలుగు గంగ ఆయకట్టు రైతులకు సాగునీరు ఇబ్బంది లేకుండా ఉండేందుకు రాజోలి, జోల ధరాశి ప్రాజెక్టులు పూర్తిచేస్తే శ్రీశైలం ప్రాజెక్టు మీద ఆధారపడకుండానే నంద్యాల జిల్లా, కర్నూలు జిల్లాలో కురిసిన వర్షాల వల్ల కడప జిల్లాలోని కేసీ కెనాల్, తెలుగు ప్రాజెక్టు అయకట్టు రైతులకు నీరు అందుతుందని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం మైదుకూరు నియోజకవర్గం అధ్యక్షులు సహదేవుడు, మండల నాయకులు మురళి, నాను బాల శివయ్య, రమేష్, గురు శంకర్, చోక్కం నారాయణ, చెక్ పోస్ట్ శ్రీనివాసులు, కత్తి నాగిరెడ్డి. లాయర్ నానుబాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అవకాశవాద రాజకీయాలను తిప్పికొట్టాలి కృష్ణా జలాల కేటాయింపుల్లో అన్యాయం చేస్తే సహించబోం

- ఓపిఎస్ అమలు చేయాల్సిందే - నూతన విద్యావిధానం మహిళలకు అరిష్టదాయకం

- బిజెపికి ధన్యవాదాలు తెలపడం శోచనీయం - బద్వేల్ బహిరంగ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** 2014, 2019, 2024 సార్వత్రిక ఎన్నికల ఎన్నికల ముంగిట బిజెపి అవకాశవాద రాజకీయాలను తిప్పికొట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ పేర్కొన్నారు. బుధవారం బద్వేల్ పట్టణంలోని కూడలిలో లౌకిక వాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ , అసమాన తలు లేని రాష్ట్ర అభివృద్ధి పేరుతో సిఐటియు మండల అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014, 2019 సార్వత్రిక ఎన్నికల ముంగిట నరేంద్ర మోడీ విదేశాల్లో పేరుకుపోయిన నల్లధనాన్ని వెలికితీసి ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షలు జమ చేస్తామన్నారని, ఎవరి ఖాతాలోనైనా రఊ15 లక్షలు కాదు, రూ15 వేలైనా పడ్డాయా అని ప్రశ్నించారు. ఇదేత రహాలో రాష్ర విభజన సమ యంలో కేంద్రంలోనీ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి కలిసి రాష్ర విభజన చేసిన సమయంలో రాష్టానికి పదేళ్లపాటు ప్రత్యేకహెూదా, వెనుకబడిన ప్రాంతాలైన రాయల సీమ ఉత్తరాంధ్రలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, రైల్వేజోన్, పోలవరం, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీలిచ్చారన్నారు. పదేళ్లు గడుస్తున్నా ఏఒక్కటీ అమలుకు నోచుకోలేదన్నారు. ఇందులో తిరుపతి మీటింగులో పదేళ్లపాటు ప్రత్యేకహెూదా ఇస్తామని మోడీ హామీనిచ్చాడని, అనంతరం 15 ఫైనాన్స్ కమిషన్ అంగీకరించలేదని పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేశాడని, 15ఫైనాన్స్ ఛైర్మన్ ను నిలదీస్తే తాము చెప్పలేదని తేలిపోయిందని చెప్పారు. ఇటువంటి అబద్దాల కోరు ప్రధానిని ఎప్పుడూ చూడలేదన్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకహెూదా గురించి మోడీని అడిగిన పాపాన పోలేదన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి పట్ల ఏమైనా భ్రమలున్నాయా అని ప్రశ్నించారు. కడపలో స్టీల్ ప్లాంట్ను ఏర్పాటు చేస్తే వేలాది మందికి ఉద్యోగాలొస్తాయని, ఫలితంగా జిల్లాల నుంచి వలసలు ఉండవని తెలిపారు. బాబు హయాంలో బండరాయి వేశాడని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి మరో బండరాయి వేశాడని, ఇటీవల జెఎస్ డబ్ల్యూ పేరుతో డ్రామాలాడుతున్నాడని ఎద్దేవా చేశారు. విభజన హామీల్లోని కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు సాధ్యంకాదని ప్రధాని మోదీ చెబుతున్నారన్నారు. అమరాతి నవనగరాల పేరుతో బాబు సాగించిన ప్రచారం తగదని చెప్పామని, వినక పోవడం వల్ల ఓడిపోయాధని, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుడా అసమానతలు లేని రాష్ట్రాభివృద్ధిని విస్మరించి బటన్ నొక్కుతున్నాడని, ఓడిపోవడం తథ్యమన్నారు. సంక్షేమం పేరుతో రృ.10 లక్షల కోట్లు అప్పు చేశాడని, ఇందులో రూ.2.5 లక్షల కోట్లు పంపణీ చేశాడని, మిగిలిన రూ.7.5 లక్షల కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పాలని నిలదీశారు. అనంతపురం జిల్లా కల్లూరులో పేదల గుడిసెలను కూల్చడం దారుణమన్నారు. ఇన్ జెక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ బరి తెగించడాన్ని గమనిస్తే, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు పోయే కాలం దాపురించిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు మోదీ, షాలతో కలిసే బాబును జైలుకు పంపించాడని, అయినప్పటికీ బాబు ధన్యవాదాలు తెలిపడం శోచనీయమన్నారు. కర్నాటక, తెలంగాణా ఎన్నికల సందర్భంగా ఎగువభద్ర, కృష్ణా జలాల పంపిణీపై కెసిఆర్తో కలిసి ట్రిబ్యునల్ వేయడం దివాలా కోరుతనమని తెలిపారు. కృష్ణా జలాల పంపిణీ విషయంలో అన్యాయం చేస్తే సహించబోమని చెప్పారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు భాస్కరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పరిశ్రమలు మూతపడున్నా ముఖ్యమంత్రికి పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో ని బిజెపి సర్కారు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అంగడి సరుకుగా మార్చుతోందని విమర్శించారు. ప్రధాని బీసి అయితే బీసీలకు ఏమి ఒరగబెట్టారో వెల్లడించాలన్నారు. తరువాత సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు రమాదేవి మాట్లాడుతూ భేటీ బచావో..భేటీ పడావో నినాదం ఇస్తూనే స్త్రీలకు నూతన విద్యా వీధానాన్ని అమలు చేస్తూ విద్యను దూరం చేస్తున్నారని విమర్శించారు. హత్యాలు , అత్యాచారాలు పెచ్చరిల్లుతున్న నేపథ్యంలో పాఠశాలల విలీనాలతో విద్యను దూరం చేయడం తగదన్నారు. భవన నిర్మాణ కార్మిక బోర్డుల నిధులను మాయం చేసి, కార్మికులకు అన్యాయం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమఆమహేశ్వర రావులకు అంగన్వడీలు మున్సిపాలిటీ యూనియన్ కార్మికులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణయ్య, రాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, బద్వేల్ పట్టణ కార్యదర్శి వర్గ దర్శి సభ్యులు పి.చాంద్ బాషా, కె.నాగేంద్రబాబు. ఎన్ భైరవప్రసాద్, ఎస్ ఏ ఖాదర్ భాషా, టీ.వెంకటేష్ , ఆర్ ఓబయ్య, ఎస్, గుంవయ్య, పెద్దఎత్తున ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముసాయిదా ఎన్నికల ఓటర్ల జాబితా పై రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో పొలిటికల్ మీటింగ్

మేము చేసిన ఫిర్యాదులపై పూర్తి నివేదిక ఇవ్వాలి - పూర్తిస్థాయిలో పనిచేయని బియల్ఒపై ఫిర్యాదు - టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** బుధవారం నాడు ముసాయిదా ఎన్నికల ఓటర్ల జాబితా పై రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో జరిగిన పొలిటికల్ మీటింగ్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ బత్యాల చంగల్ రాయుడు ఈ సంద ర్భంగా ఆర్డీవో మీరు ఇచ్చిన 22 వేల ఫిర్యాదుల్లో ఇంకా సుమారు 5 వేల పైచిలుక ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని తెలిపగా బత్యాల వాటికి సంబంధించిన వివరాలను ఆ ఓటర్ల సమా చారాన్ని మాకు అందజేయమని కోరారు. అలాగే తెలుగుదేశం పార్టీ తరపున ఫిర్యాదులను కూడా పూర్తిస్థాయిలో పరిశీలించి పూర్తి చేయలేదని వాటిని మళ్లీ మీకు అందజేస్తున్నామని ఇప్పటికైనా వాటన్నిటిని పరిశీలించి పూర్తిచేసి దానిపై ఒక నివేదికను మా ఇవాళ అన్నారు. ఓటర్ల జాబితా తికమకగా ఉందని దాన్ని కూడా కొంత సవరించాలని తెలిపారు. అలాగే ఓటర్ హెల్ప్ లైన్ లో ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉన్న వాటిని ఆన్లైన్ చేయడానికి ఆప్షన్ లేదని ఇంకా మేము ఆన్లైన్లో చేసిన వాటికి సమాధానం నివేదిక్ కూడా ఓటర్ హెల్ప్ లైన్ లో వచ్చే విధంగా అవకాశం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు., వీటిపై ఆర్డిఓకి కూడా ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# హైవే అధికారులు స్థానికుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకోవాలి

- జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నేషనల్ హైవే నిర్మాణంలో చేసిన మార్పులతో అమ్మచెరువుమిట్ట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుకొని సమస్య పరిష్కారం కోసం బుధవారం జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్ అక్కడకి చేరుకొని హైవే అధికారులతో చర్చించారు.దీనిపై త్వరతగతిన సమస్యను పరిష్కరిస్తామని నేషనల్ హైవే అధికారులు హామీ ఇచ్చారని చెప్పారు.మదనపల్లె నియోజకవర్గంలోని అమ్మచెరువు మిట్ట నందు హైవే పనుల వల్ల స్థానికంగా నివాసం ఉంటున్న గృహాల కంటే సుమారు 10 నుండి 15 అడుగులు లోతున ఆ హైవే ఏర్పాటు కోసం పనులు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై క్షేత్ర స్థాయిలోకి వెళ్లి నివాస గృహాల ప్రజలు రోడ్డు లోతు చేయడం వల్ల సుమారు 5, 6 వీధుల ప్రజలు ఎటు వంటి ఇబ్బందులు పడు తున్నారో తెలుసుకు న్నారు.వారికి నిత్యవసరాలైన నీళ్లు ట్యాంకర్లు గాని,ఇండ్లలోకి రాకపోకలకు చాలా ఇబ్బందులు పడతారని వివరించారు. వీటిపై అధికారులు దృష్టి పెట్టి రోడ్డు ఎత్తును పెంచడం లేదా స్థానిక ప్రజల సౌకర్యార్థం సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని,లేని పక్షంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడతారని అధికారులకి తెలియజేశారు. దీనిపై నేషనల్ హైవే రోడ్డుని హైట్ పెంచడం లేదా సర్వీస్ రోడ్డు కేటాయించడం ఏదో ఒకటి చేస్తామని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి కె. మురళి,మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కోన భాస్కర్,ఏఐటియుసి పట్టణ కార్యదర్శి తిరుమల, టిడిపీ ఒకటవ ఇంచార్జ్ కంచర్ల మల్లికార్జున నాయుడు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగు జాతి రత్నం పొట్టి శ్రీరాములు



**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ప్రపంచంలో తెలుగు జాతి యావత్తు కు మణిరత్నంగా నిలిచాడని ఐటిఐ ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగరాజు కొనియాడారు. బుధవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఐటిఐ లో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన నాగరాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శప్రాయుడుగా నిలిచాడన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆంధ్ర రాష్ట్ర ప్రతిష్ట ఇనుమడింప చేయడానికి నేటి యువత అన్ని రంగాలలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐటిఐ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ టాప్-2 సైంటిస్టుల జాబితాలో మిట్స్ అధ్యాపకులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)కి చెందిన ముగ్గురు ప్రొఫెసర్లు 2023 సంవత్సరానికి గాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ ప్రపంచంలోని టాప్ 2 పర్సంట్ సైంటిస్టుల జాబితాలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్‌అన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ శివయ్య.పి మరియు మెహర్ కుల్కాని,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన దిలీప్.జిలకు ఈ ఘనత లభించిందని ఆయన అన్నారు.పరిశోధన రంగంలో చేసిన కృషికిగాను వీరికి ఈ ఘనత సాధించినట్లు ఆయన అన్నారు.ఈ అధ్యాపకులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# ఎస్ఎఫ్ జిల్లా మహాసభలు వాయిదా

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఎస్ఎఫ్ జిల్లా మహాసభలు వాయిదా పడినట్లు ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడేపల్లి కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం స్థానిక పులివెందులలోని ఎస్ఎఫ్ కార్యాలయం నందు పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ ఈనెల 3, 4 ,5,వ తారీఖున జరగబోవు ఎస్ఎఫ్ జిల్లా మహాసభలు వాయిదా వేయడం జరిగిందని ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ రామ్మోహన్ కి ఆరోగ్య రిత్యా కుడి కాలుకు యాక్సిడెంట్ కావడం చేత జిల్లా మహాసభలను వాయిదా వేయడం జరిగిందని, ఈ విషయాన్ని ఎస్ఎఫ్ సభ్యులు మరియు ప్రజలు గుర్తించాలని తదుపరి జరగబోవు ఎస్ఎఫ్ జిల్లా మహా సభల గురించి త్వరలోనే తెలియజేస్తామని ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



పత్రికా ముఖంగా తెలియజేస్తున్న పైడిపల్లి కిషోర్



గాయపడిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్

# అసమానతలు లేని అభివృద్ధి కోసం పోరాడుతాం

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని విస్మరించిన పాలకులు – సిపిఎం ప్రజారక్షణ బేరి బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి





**కడప సిటీ మేజర్ న్యూస్ :** సిపిఎం ప్రజారక్షణ బేరి పేరుతో రాష్ట్ర బస్సు జాత కడపకు వచ్చిన సందర్భంగా పాత బస్టాండ్ దగ్గర బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం రాష్ట్రవ్యాప్తంగా పశు జాతాలు నిర్వహిస్తున్నామని ముగింపు సందర్భంగా ఈనెల 15వ తేదీన విజయవాడలో గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్ళు పూర్తి కావస్తోందని ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ లాంటి విభజన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రజల్ని నిలువునా మోసం చేసిన బిజెపి అంతటితో ఆగకుండా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గుండెకాయ..లాంటి విశాఖ ఉక్కును తెగనమ్మడానికి తయారైందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కరువు చాయలు తీవ్రస్థాయిలో ఉన్నాయని ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాలు కూడా అరకొరగా ప్రకటించారని తీవ్రమైన వర్షపాతం లోటు నెలకొందని తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి కరువు నివారణకు వలసల నివారణకు నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు నికరజలాలు కేటాయించకుండా పాలకులు తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. సంపన్నులు మాత్రమే అభివృద్ధి అవుతున్నారని సామాన్య పేద మధ్య తరగతి ప్రజలు అప్పులు ఆత్మహత్యలతో కాలం గడుపుతున్నారని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. అన్నదమ్ముల్లా సమైక్యంగా మెలగవలసిన ప్రజల మధ్య బిజెపి విద్వేషాలు రాజేస్తోందని మైనారిటీలకు భద్రత లేకుండా పోతోందని కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను తెచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్రాల హక్కుల్ని హరిస్తూ ఏకపక్షంగా నిర్ణయాలను రుద్దుతోందని విద్య, వైద్యం ప్రైవేటీకరించడం వలన సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి భారంగా మారింది అన్నారు.. ప్రభుత్వ రంగాన్ని, ప్రజల ఆస్తుల్ని అంబానీ, అదానీలకు దోచిపెడుతోందని తెలిపారు. దేశంలో నిరుద్యోగం రికార్డు స్థాయిలో పెరిగిపోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్పొరేట్ సేవలో తరిస్తున్నారు. కృష్ణ పట్నం, గంగవరం మేజర్ పోర్టులతో బాటు రాష్ట్ర ప్రజల సంపదను ఒక్కొక్కటిగా అదానికి నైవేద్యం పెడుతున్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసి విభజన హామీలకు ఎసరు పెట్టినా కేంద్రాన్ని పల్లెత్తు మాట అనే ధైర్యం లేనప్పుడు 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నా ప్రజలకు, రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని తెలిపారు. రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేయడం చేతకాక, వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల జపం చేస్తున్నారని తెలిపారు. కేంద్రం చెప్పిన విధంగా తలాడిస్తూ ప్రజలమీద మోయలేని భారాలను వడ్డిస్తున్నాడు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో, మోటార్లకు మీటర్ల పేరుతో, ఆస్తిపన్ను నుంచి చెత్తపన్ను వరకు అనేక భారాలు మోపుతు న్నారు. ప్రభుత్వ విద్యా విధానంతో ప్రభుత్వ పాఠశాలలు మూతబడుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులు నామమాత్రంగా తయారవడంతో కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడికి సామాన్యులు బలైపోతున్నారు. లక్షలాది ప్రభుత్వోద్యోగులకు, ఉపాధ్యాయులకు పెన్షన్ విషయంలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి జి.పి. ఎస్ పేరుతో మోసం చేసింది జగన్ ప్రభుత్వం, అంగన్వాడీలకు, ఆశాలకు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చేసిన వాగ్దానాలన్నీ గాలికెగిరిపోయాయి. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న టిడిపి రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించకపోగా పార్లమెంట్లో బిజెపిని బలపరు స్తోంది. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పోర్టుల్ని ఆదానీ పరం చేసినా, విద్యుత్ చార్జీలను భారీగా వడ్డిస్తున్నా, ఉద్యోగుల పెన్షన్కి ఎసరు పెట్టినా,చంద్రబాబునోరువిప్పడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, రాష్ట్రాన్ని పూర్తిగా గాలికొదిలేశాయి. ప్రమాదంలో పడిన మన రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలన్నా, సామాన్య ప్రజలకు నిజమైన ఊరట లభించాలన్నా ప్రజలే ఐక్యంగా కదలాలి. అప్పుడే మన హక్కులను కాపా డుకోగలం. గతంలో చేసిన పోరాటాల ఫలితంగా అనేక ఫలితాలు సాధించాం. ఇప్పుడు మళ్ళీ అటువంటి మరొక మహోద్యమం కోసమే సి.పి.ఐ (ఎం) ప్రజారక్షణ భేరి మోగిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధిని సాధిద్దాం!!అనే నినాదంతో నవంబర్ 15న జరిగే బహిరంగ సభకు సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి కేంద్ర కమిటీ నాయకులు బివి రాఘవులు తోపాటు రాష్ట్ర ముఖ్యమైన నాయకులు పెద్ద ఎత్తున జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య ఉమామహేశ్వరరావు శివ నాగరాణి రమాదేవి తోపాటు జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్జిల్లా నాయకులు రామ్మోహన్ మనోహర్ సుబ్బమ్మ శివకుమార్ దస్తగిరి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాపిరెడ్డిసిఐటియునాయకులుచంద్రారెడ్డి వెంకట సుబ్బయ్య లక్ష్మీదేవి తోపాటు ప్రజాసంఘాల నాయకులుశివకుమార్ఓబులేష్ రాజేంద్ర సునీల్ మహిళా సంఘంనాయకులుకామేశ్వరమ్మతోపాటువివిధ మండలాలనాయకులుపెద్దఎత్తున పాల్గొన్నారు

# రామలింగేశ్వర ఆలయంలో పూజ,పీర్ల మఖాన్‌లో ప్రార్థనలు

టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత ఆలయంలో పూజలు నారా చంద్రబాబుకు న్యాయస్థానం మధ్యంతర బెయిల్ ఇచ్చిన సందర్భంగా చిన్నమండం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఏర్పాటుచేసిన రామలింగేశ్వర ఆలయంలో ,స్థానిక పీర్ల మఖాన్ లో పూజలు,ప్రార్ధనలు నిర్వహించిన కార్యక్రంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిలు ఇవ్వడం తెలుగు ప్రజలకు ఆనందదాయకం, సంపూర్ణ ఆరోగ్యంతో, రెట్టింపు ఉత్సాహంతో రాబోయే ఎన్నికలలో తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగాచంద్రబాబునాయుడు ఎన్నికై ప్రజా సేవకు పునరం కితం కావాలని, వారి అనుభవం ఆంధ్ర రాష్ట్రాన్ని మరింత ముందుకు ప్రగతి పథంలోముందుకునడపాలని,రాయచోటినియోజకవర్గంలో 52 రోజులుగా వివిధ మండలాల్లో,గ్రామాల్లో అనేక ప్రాంతాల్లో కుల మతాలకు అతీతంగా చంద్రబాబుకు తోడుగా నిలిచిన రాయచోటి నియోజకవర్గ ప్రజలకుసానుభూతి వ్యక్తపరిచిన నాయకులకు, కార్య కర్తలకు తెలుగుదేశం పార్టీ కుటుంబ శ్రేణులకు ఆయన కృతజ్ఞతాభి వందనములు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లి కార్జున.జిల్లా మైనారిటీ నాయకుడు ఇర్షాద్ ఖాన్,సుగవాసి శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహీదా?న్ .బాలచంద్రాయాదవ్. రైసుమిల్ శంకర,సిద్దయ్య,ఫిరోజ్,మస్తాన్. సైఫుల్లా ఖాన్.వాజీద్.సాదిక్. రాంప్రసాద్ నాయుడు,మల్ రెడ్డి.బాబ్జాన్.నావాజ్. హయాతి,నవాజ్, శాదక్, మన్నేరు రామాంజనేయులు,బడిశెట్టి రవి,మనోహర్, సహదేవా,కోటి,పాల్గొన్నారు.



# సచివాలయ మహిళ ఆరోగ్య కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి వినతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గ్రామ,వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళ ఆరోగ్య కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కొండయ్యకి యూనియన్ సభ్యులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపి గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లీలావతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శాఖలో పనిచేసే ఏఎన్ఎంలు/సచివాలయ హెల్త్ సెక్రెటరీలు వారం రోజుల నుంచి 5 మంది విధులు నిర్వహిస్తున్న సమయంలో చనిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలపై రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్నసచివాలయం ఏఎన్ఎం/హెల్త్ సెక్రెటరీలైన మహిళా ఉద్యోగులకు ఆన్ లైన్ యాప్స్ వలన పనిభారం పెరిగి అధిక ఒత్తిడి గురవుతున్నారన్నారు. దీంతో వారి ఆరోగ్యం దెబ్బతింటోందని, దీంతో విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇలాంటి సంఘటనలపై మరియు ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీసేటటువంటి ఆన్లైన్ యాప్స్ కుదించి పనిభారాన్ని తగ్గించాలని,యూనిఫామ్ అలవెన్స్, బయోమెట్రిక్ సడలింపు,అన్ని రకాల సెలవులు హెచ్ ఆర్ఎంఎస్ లాగిన్ లో పొందుపరచాలనే విషయాలను పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమాన్ని కోరి 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవ చేసేటటువంటి ఆరోగ్య కార్యకర్తల సమస్యలపై నిర్లక్ష్యం విడనాడి వారి సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు ఈ విషయాలపై ఉన్నతంగా ఆలోచించి ఈ ఆన్లైన్ యాప్స్ కుదించి పనిభారం పనిఒత్తిడి తగ్గించాల న్నారు. వారికి ఉన్నటువంటి సమస్యలన్నీ న్యాయమైనవని భావించివెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్పందిస్తూ మహిళా ఆరోగ్య కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

# అమర జీవి త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీని వాసులరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక రాజబాట వీధి సమీ పంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పంజగల మధుసూదన్ బాబు, డాక్టర్ నల్లం నాగేశ్వరరావు, వల్లెపు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వల్లపురెడ్డి సూరారెడ్డి, ఎడవల్లి రమణయ్య, నందికుంట రామగోవిందురెడ్డి, ఎడవల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లచే జాతీయ సమైక్యతా ర్యాలీ : బాలికల జూనియర్ కళాశాలప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి

మదనపల్లె,మేజర్‌న్యూస్ : స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమే కాకుండా ప్రతిజ్ఞ,ఐక్యతా ర్యాలీని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి, అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మదనపల్లి పట్టణం లో నిర్వహించారు. అక్టోబర్ 31న స్వాతంత్ర్య పోరాటం లో ప్రముఖ పాత్ర పోషించిన ఉక్కు మనిషి సర్దార్ వల్ల బాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ప్రాన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి, అధ్యాపకులు విద్యార్థ్నులు ఘనమైన నివాళులర్పిం చారు. స్వాతంత్ర అనం తరం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మంత్రి వర్గంలో స్వతంత్ర భారత హెూంశాఖ మంత్రిగా,ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పటేల్ అనేక సవాళ్ళను ఎదుర్కొన్నారని, దేశవ్యాప్తంగా అనేక చోట్ల అల్లర్లు చెలరేగిన,కొంత మంది సంస్థానాధిపతులు స్వతం త్రతను కోరుకొన్నారని అట్టివారిని నయాన,భయాన, రాజనీతితో వారిని అణచి చేయణం జరిగిందని వివరించారు. దేశంలోని 565 సంస్థానాలను స్వతంత్ర భారతావనిలో విలీన చర్యలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. జమ్ము కాశ్మీర్ ను కూడా రాజా హరిసింగ్ సహకారంతో భారత్ లో విలీనం చేశారన్నారు. కావున నేటి యవత దేశ సమైత్యత,సమగ్రత,రక్షణ బాధ్యతను చేపట్టి దేశ అవిచ్చిన్న శక్తుల పట్ల జాగురూకతతో వ్యవహరిస్తూ ప్రపంచంలో ఒక గొప్ప శక్తిగా,ఆశాజ్యోతిగా వెలిగేలా మనం అభివృద్ధి చెందాలని




ప్రిన్సిపాల్ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి, సీనియర్ అధ్యాపకురాలు శివపార్వతి దేవి,( శీదేవి, అద్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేత సేగు రెడ్డెప్ప రెడ్డి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనే మళ్ళీ సీఎం కావాలి

– రాజంపేట నియోజకవర్గ లబ్ధిదారుల సంక్షేమ పథకాలకు రూ. 1215 కోట్లు – ఆపు బాబు నాటకం.. జగనే మా నమ్మకం

– జెడ్పీ ఛైర్మెన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి





**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనే మళ్ళీ సీఎం కావాలని జెడ్పీ ఛైర్మెన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి లు తెలిపారు. మండలంలోని భాకరాపేట సమీపంలో వున్న 11వ ఏపీఎస్పీ బెటాలియన్ లో బుధవారం జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారధులకు, వాలంటీర్లకు కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జెడ్పీ ఛైర్మెన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. పేదల ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన 2 పేజీల మ్యానిఫెస్టో ఇచ్చారన్నారు. ఆయన రెండు సంత్సరాల పాలనలోనే 98 శాతం హామీలను అమలు చేశారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు 600 హామీలను ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక ఆ మామీలను అమలుచేయలేదని విమర్శించారు. ఆపు బాబు నాటకం జగనే మా నమ్మకం అనే నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక నవరత్నాలను ప్రవేశ పెట్టి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అర్హులైన వారందనికి సంక్షేమ పథకాలను అందజేశారన్నారు. రాజంపేట నియోజకవర్గంలో అమ్మ ఒడికి 35,659 మంది తల్లులకు 141 కోట్లు, వైయస్సార్ చేయూత ద్వారా 15,36 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 73 కోట్లు, వైయస్సార్ పెన్షన్ ద్వారా 44,950 మంది లబ్ధిదారులకు 414 కోట్లు, వైయస్సార్ ఆసరా ద్వారా 38,446 మందికి 108 కోట్లు, వైయస్సార్ రైతు భరోసా ద్వారా 33,004 మందికి 160 కోట్లు ఇలా ఇతర మరిన్ని పథకాలకు రాజంపేట నియోజకవర్గానికి 1215 కోట్లు నాలుగున్నర్ర సంవత్సర కాలానికి ఖర్చు చేశారన్నారు. ఆయన పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్జీలకుఉప ముఖ్యమంత్రి పదవులను కట్టబెట్టారన్నారు. కార్పోరేట్ స్థాయిలో ఆసుపత్రులు కట్టించారని నాడు- నేడు కింద పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. తెలుగు మీడియం చదివితే రాష్ట్రంలోనే పరిమితమవుతుందని, ఇంగ్లీష్ మీడియం అయితే ప్రపంచ దేశాల్లో ఎక్కడికైనా వెళ్లి రావచ్చునని పేద ప్రజల పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదవాలని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్యను అమలు చేశారన్నారు. జగన్ ఎందుకు కావాలంటే ఈ పథకాలను ఇలానే కొసాగాలంటే రాష్ట్రానికి మళ్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ సింగం నీలకంఠా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ యేకుల రాజేశ్వరి రెడ్డి, సింగిల్విండో అధ్యక్షులు జ్యోతి జగదీష్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ దీపం లక్ష్మీదేవి, మండల కో – ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, జేసీఎస్ మండల ఇంచార్జి రాజశేఖర్ రెడ్డి, రైతు విభాగం మండల కన్వినర్ పల్లె సుబ్బరామిరెడ్డి, ఎంపీటీసి లు దేరంగుల శివయ్య, లక్ష్మీరెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు ఉపాసి వెంకట రమణా రెడ్డి, తుర్రా ప్రతాప్, కే. వి సుబ్బయ్య, కుప్పం సుబ్బారెడ్డి, శోభన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జ్యోతి వెంకట సుబ్బారెడ్డి( డ్రిప్పు ), చేపూరి ఓబయ్య, మాధవరం –1 సర్పంచ్ అవ్వారు జానకి రామయ్య, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, శాఖరాజుపల్లి సర్పంచ్ శ్రీకాంత్, బొగ్గిడివారిపల్లి ఉప సర్పంచ్ యల్లారెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, హిదాయతుల్లా, ఆలం చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## బాబు ష్యూరిటీ.... భవిష్యత్తుకు గ్యారెంటీ..... మాజీ ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి, నంద్యాల కొండారెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** స్థానిక మాజీ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా యువనాయకులు నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యం లో బుధవారం "బాబు ష్యూరిటీ.... భవిష్యత్తుకు గ్యారెంటీ" 1వ రోజు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గోపవరం పంచాయతీలోని భగత్ సింగ్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో లోని పథకాలను వివరిస్తూ,వైసీపీ ప్రభుత్వం చేసే అరాచక పరిపాలనను ప్రజలకు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్ర బాబు నాయుడు గారిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులుగోపవరంమాజీ సర్పంచ్ అల్లా బకాష్, ద్వారక చర్ల లక్ష్మి రెడ్డి, బచ్చల ప్రతాప్, శంకర్, పీరా, గౌస్, జమాల్ సాహెబ్, షఫీ, దానియేలు, మార్తల వెంకట సుబ్బారెడ్డి,మార్తల రాఘవరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ధనియాల ఈశ్వర్ రెడ్డి, ధనుంజయ ఆచారి, ధనియాలరాఘవరెడ్డి,ఇనాయతుల్ల, మహిళ నాయకులు లక్ష్మి, అలవేలు, జనసేన నాయకులు శివ కళ్యాణ్‌రెడ్డి,లక్ష్మణ్‌సింగ్, వినోద్, సోహెబ్, ప్రసాద్, నాగరాజు, నాయకులు వంగల నారాయణ రెడ్డి, లక్ష్మీపేట గురివి రెడ్డి, సాకం నాగేశ్వర రెడ్డి, వద్ది బాలుడు, ఎరన్న, మార్తల రఘునాథ్ రెడ్డి, అర్కటవేములకృష్ణారెడ్డి,మార్తల గురివి రెడ్డి, చీమల రాజశేఖర్‌రెడ్డి,కాట్‌రెడ్డి,ఈశ్వర్‌రెడ్డినగర్ రామ చంద్రారెడ్డి,చెంద్రాయుడు, బి.సి పుల్లయ్య, రమణ, చౌటపల్లె రమణా రెడ్డి, మద్దిలేటి రెడ్డి, పల్లేటి రాముడు, శ్రీరామ మూర్తి, రంగడు, పల్లా శంకర్, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఓ వరం

– మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా వెల్లడి




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఓ వరమని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని 21వ వార్డులో కౌన్సిలర్ ఎస్.ఏ షర్మిళా భాను ఆధ్వర్యంలో స్థానిక ఉర్దూ పాఠశాల లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నవాజ్ బాషా హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యేకి కౌన్సిలర్ షర్మిల భాను,వైకాపా నాయకులు ఇర్ఫాన్ ఖాన్ ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడానికి ముఖ్యమంత్రి జగన్ పరితపిస్తున్నారన్నారు.వైకాపా అధికారంలోకి వచ్చిన అనంతరం రెండేళ్లపాటు కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసిందన్నారు.అయితే ఎన్ని కష్టాలు ఉన్న సంక్షేమ పథకాలను సకాలంలో అందజేసిన ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని కొని యాడారు. ప్రతిపక్షాలు ఎన్ని కుయు క్తులు పన్నినా వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఫ్యాన్‌ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం కౌన్సిలర్ షర్మిల భాను, ఇర్ఫాన్ ఖాన్ లు మాట్లాడుతూ గ్రామ,వార్డు సచి వాల యాలను ఏర్పాటుచేసి ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను సులభంగా అందజేస్తున్నార న్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లోకి నగదు వేస్తున్న ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు.ఇక ఎమ్మెల్యే నవాజ్ బాషా సహకారంతో వార్డున అనే విధాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.వార్డులో మౌలిక సదుపాయాలు కల్పనకు ఎమ్మెల్యే తగినన్ని నిధులు మంజూరు చేశారని కొనియాడారు.వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలపరిష్కారానికికృషిచేస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్,ఎస్.వి.రమణ,వెంకట శివారెడ్డి, రాజేష్, ఈశ్వర్‌నాయక్,రామిశెట్టి శివయ్య, సుధా కర్,రేణుకమ్మ,జెసిఎస్ ఇంచార్జ్ బావాజాన్, మున్సి పల్‌కోఆప్షన్‌నెంబర్‌శారదారెడ్డి,వైఎస్ఆర్సి పికార్మిక విభాగంనాయకులుషరీఫ్ వైఎస్ఆర్సిపి నాయకులు రఫీక్‌ఆహమ్మద్,పసుపురవి,వార్డుప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం పుట్టపర్తి సర్కిల్ లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ప్రొద్దుటూరు అధ్యక్షులు గుండా. పద్మనాభయ్య, సెక్రటరీ పచ్చిపులుసు నరసింహారావు, ట్రెజరర్ జయం . సురేష్ బాబు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ప్రాణత్యాగం వల్ల మనకు భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పడిందని తెలియజేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు గాంధీజీ అడుగుజాడల్లో నడిచి స్వాతంత్రం సిద్ధించటం కోసం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మన ఆవోపా వైస్ ప్రెసిడెంట్ రవ్వా .శ్రీనివాసులు, ఈసీ మెంబర్స్ బచ్చు. రమణయ్య,శేగు . భాస్కర్ సీనియర్ అవోపా సభ్యులు ప్రభు కుమార్,నాగరాజు, తదితరులు అవోపా సభ్యులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఆరోగ్య సమాచారము కరదీపిక పుస్తకం పంపిణీ



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని సోముల వారి పల్లె రెండవ సచివాలయం లో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం లో వ్యక్తిగత ఆరోగ్య సమాచారము అనే కరదీపిక పుస్తకం ను పంపిణీ చేస్తూ ఈ కరదీపిక లో సామాన్య ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరమైన సమాచారము ఉందని ప్రతి ఒక్కరూ ఇందు లోని సమాచారము ను అవగాహన చేసుకోవాలని మందులతో పాటు ఆహారపు అలవాట్లు వ్యాయామం ద్వార వ్యాధుల నుండి సురక్షితంగా ఉండవచ్చుని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.మహాలక్ష్మి పేర్కొన్నారు.ఈ కార్య క్రమం లో సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్ యంఎల్ హెచ్ పీ గంగ తులసీ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్త గాయత్రి ఆశా కార్యకర్తలు కరుణామణి చంచమ్మ సాలమ్మ శ్రీదేవి పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి రక్తదానం

శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి..



**వల్లూరు మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న మండల పరిధిలోని వల్లూరుకు చెందిన గర్భిణీ మహిళకు బుధవారం రక్తదానం చేయడం జరిగింది. బీచ్ వారి పల్లెకు చెందిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వల్లూరు కు చెందిన వినయ్ రక్తదానం చేశారు. కడప రిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన గర్భిణీ మహిళలకు రక్తదానం చేసినందుకు వినయ్ కి శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఈశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, ఆపదలో ఉన్నవారికి మానవతా దృకృథంతో ముందుకు వచ్చిసహాయం చేయడం సమాజానికి సేవ చేయడమేనని అన్నారు, రక్తదానం చేయడం వలనఒక ప్రాణం కాపాడవచ్చు అని తెలిపారు, ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని అన్నారు..